# DD9 వార్త

తెలుగు దినపత్రిక

బుధవారం, డిసెంబర్ 10, 2025




# అక్కకే హక్కుంది

## కాంగ్రెస్ కి ఓటు.. అభివృద్ధికి చోటు

- సీతక్క ఇలా కాలో రసవత్తర పోరు
- అభివృద్ధి మంత్రంతో హస్తం పార్టీ ముందుకు
- చేసిన అభివృద్ధి చెప్పుకుంటూ
- చేయాల్సినవి గుర్తు చేసుకుంటూ..
- గెలుపే లక్ష్యంగా ప్రచారంలో దూకుడు
- ప్రతిష్టాత్మకమైన ఏటూర్ నాగారంలో
- పాగా వేసే దిశగా సీతక్క అడుగులు
- హస్తగతం చేసుకునేందుకు ప్రణాళిక బద్ధంగా పరుగులు
- కాకులమర్రికి దీటుగా కృష్ణా స్త్రం

13 లో

సీతక్క ఇలా కాలో స్థానిక సంస్థల ఎన్నికల పోరు రసవత్తరంగా మారుతుంది... ములుగు జిల్లాలోని కొన్ని ప్రతిష్టాత్మకమైన ప్రాంతాల్లో కాంగ్రెస్ బి ఆర్ఎస్ ల మధ్య పోటీ ఉత్కంఠ భరితంగా సాగే అవకాశాలు ఉన్న నేపథ్యంలో ఆయా ప్రాంతాల్లో గెలుపు కోసం ఇరు పార్టీలు ఒక ప్రణాళికాబద్ధమైన వ్యూహంతో ముందుకెళ్తున్నాయి. ప్రధానంగా మంత్రి సీతక్క ఇలా కాగా పేరు ఉన్న ములుగు జిల్లాలో సర్పంచ్ ఎన్నికలు రసవత్తరంగా సాగ బో తున్నాయి.. జిల్లాలో ఇరు పార్టీలు గెలుపే లక్ష్యంగా పావులు కదుపుతున్న నేపథ్యంలో ఇక్కడ స్థానికపోరు నువ్వా నేనా అన్నట్లుగా జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా ఏటూర్ నాగారం గ్రామపంచాయతీని కైవసం చేసుకునేందుకు అటు అధికార పార్టీ ఇటు ప్రధాన ప్రతిపక్ష పార్టీలు ఎత్తులు పై ఎత్తులు వేస్తూ ముందుకు సాగుతున్న నేపథ్యంలో అందరి చూపు ఏటూర్ నాగారం వైపే ఉంది. అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్న ఈ సర్పంచ్ కు సంబంధించి గెలుపుపై ఇరు పార్టీలు ధీమాన వ్యక్తం చేస్తున్నప్పటికీ మంత్రి సీతక్క నేతృత్వంలో అభివృద్ధి మంత్రాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి విజయం సాధించే లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీ దూకుడుతో కూడిన ప్రణాళికతో ముందుకెళ్తోంది

**డిడి 9 వార్త ములుగు జిల్లా**



# నేను లోకల్

## కాదనే వాళ్ళకి ఒకటే చెప్తున్న.. ఏడు తరాల చరిత్ర ఏటూర్ నాగారంలోనే ఉంది

2 లో



- మొదటి సర్పంచ్ మా తాత గోపాలరావు
- శ్రీలతకే పట్టం కట్టేందుకు సన్నద్ధం
- మేజర్ పంచాయితీ కైవసం చేసుకునే దిశగా బీఆర్ఎస్
- సమీకరణాలన్నీ లక్ష్మణ బాబు వై(పే)ఫే
- కాకులమర్రి కాదనడు ఏది
- ఎవరొచ్చి అడిగిన ఇట్టే ఇచ్చేస్తాడు
- సొంత డబ్బులతో అంబులెన్స్ ఏర్పాటు
- ఆంజనేయ విగ్రహం ఏర్పాటు



కాకుల మర్రి మార్క్ రాజకీయం ఏటూర్ నాగారం లో ప్రత్యేకతను సంతరించుకుంది,కుటుంబ వారసత్వం ఒక బలం అయితే లక్ష్మణ రావు చేసిన సేవ కార్యక్రమాలు ఆయనికి ఒక మైలురాయిగా నిలిచాయనడంలో సందేహం లేదు. ఈ రోజు వారిని గెలిపించేందుకు అవి ప్రథమ స్థాయిలో నిల్చుని ఉన్నాయి.అందుకే ఈ ఒక్క ఏటూర్ నగరం మాత్రం రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసి కట్టుగా మన ఆడబిడ్డ లక్ష్మణ బాబు సతీమణి శ్రీలతకే పట్టం కట్టేందుకు సన్నద్ధం అయినట్లు తెలుస్తోంది.



**- ఏటూర్ నాగారం, (డిడి9 వార్త)**



9 లో

## ముక్కోటి ఏకాదశికి

# కనువిందు

- గోదావరి తీరాన వైభవంగా తెప్పోత్సవం
- రివర్ ఫెస్టివల్ కు భారీ ఏర్పాట్లు
- భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

# ముగిసిన ప్రచార పర్వం

- మూగబోయిన మైకులు
- ఇక ప్రలోభాల జాతర..
- మద్యం, విందు, వినోదాలు..

7 లో





# వార్ వన్ సైడే..

- భద్రాద్రిలో మానే గెలుపు తథ్యం
- కాంగ్రెస్ వర్గ విభేదాలతో డీలా
- అంతగా ప్రభావం చూపని బీజేపీ కూటమి
- భద్రాచలం పట్టణాన్ని మోడల్ టౌన్‌గా తీర్చిదిద్దుతా
- రామాలయ అభివృద్ధి, కరకట్ట పునర్నిర్మాణంపై దృష్టి సారిస్తా
- ఒక్కసారి అవకాశం ఇవ్వండి.. ప్రజా సేవకుడిలా పనిచేస్తా-మానే రామకృష్ణ

12 లో

భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ ఎన్నికల వాతావరణం వేడెక్కింది. ఎనిమిది సంవత్సరాల సుదీర్ఘ విరామం తర్వాత జరుగుతున్న ఈ ఎన్నికల్లో, మాజీ వీఆర్వో, నికార్సైన రాజకీయ నాయకుడు మానే రామకృష్ణ బి.ఆర్.ఎస్. సర్పంచ్ అభ్యర్థి గెలుపు దాదాపు ఖాయమైనట్లే కనపడుతుంది ఒక వైపు వర్గ విబేదాలతో కాంగ్రెస్ కొంతమేర డీలా పడగ,బీజేపీ కూటమి అంతగా ప్రభావం చూపించకపోవడం తో గెలుపు పవనాలన్నీ మనే వైపు చూపడంతో భద్రచలం సర్పంచ్ బరిలో మానేది వార్ వన్ సైడ్ అయిపోతుందనే సంకేతాలు వెల్లువడుతున్నాయి

**భద్రాచలం, డిడి9 వార్త**



ప్రజా సేవకై ప్రభుత్వ ఉద్యోగం వదిలి నికార్సయిన రాజకీయం వైపు

15 ఏళ్లుగా ఒకే పార్టీలో కొనసాగుతూ కరుడు గట్టిన బీఆర్ఎస్ వాదిగా గుర్తింపు



# నేను లోకల్

## కాదనే వాళ్ళకి ఒకటే చెప్తున్న..
## ఏడు తరాల చరిత్ర ఏటూర్ నాగారంలోనే ఉంది



- మొదటి సర్పంచ్ మా తాత గోపాలరావు
- శ్రీలతకే పట్టం కట్టేందుకు సన్నద్ధం
- మేజర్ పంచాయితీ కైవసం చేసుకునే దిశగా బీఆర్ఎస్
- సమీకరణాలన్నీ లక్ష్మణ బాబు వై(పే)ఫే
- కాకులమర్రి కాదనడు ఏది
- ఎవరొచ్చి అడిగిన ఇట్టే ఇచ్చేస్తాడు
- సొంత డబ్బులతో అంబులెన్స్ ఏర్పాటు
- ఆంజనేయ విగ్రహం ఏర్పాటు






**ఏటూర్ నాగారం,డిసెంబర్ 10,(డిడి9 వార్త):** స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారం ముగియనుండడంతో చివరి రోజు మంగళవారం భారీ స్థాయిలో ప్రచారం చేసారు ఈ క్రమంలోనే ఏటూర్ నాగారం మేజర్ పంచాయితీ అభ్యర్థి కాకులమర్రి శ్రీలత ఆశేష జన సందోహం మధ్య ప్రచారం జోరుగా సాగింది,ములుగు జిల్లాలో అత్యంత కీలక ప్రాంతం గా భావించే ఏటూర్ నాగారం వైపే అందరి చూపు పడింది.బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణబాబు సతీమణి కావడమే విశేషం.ఆయనకున్న ప్రజాభిమానానికి ఎంతటి వారిని పోటీగా పెట్టిన అతనికి పోటీనే ఉండదు,అనే భావన ఈ ప్రాంత వాసుల్లో నెలకొంది.ఏది అడిగిన కాదనకుండా చేసే నిర్మల మనస్కుడిగా పేరుగాంచిన లక్ష్మణ బాబు,ఎటువంటి పదవి లేకుండా ప్రాంతం లో ఉన్న సమస్య ని దృష్టిలో పెట్టుకుని అంబులెన్స్ సదుపా యం కలిపించిన వ్యక్తి,అంతేకాదు సమస్య అని ఇంటికి వచ్చిన వారి అవసరం తీరుస్తాడు.అందుకే ఈ ప్రాంత వాసులు లక్ష్మణ బాబు కి లేదు పోటీ ఆవిడ సతీమణి గెలుపు తధ్యం అని తేల్చిచెప్పేస్తున్నారు. ఏటూరునాగారం గ్రామంలో మంగళవారం జరిగిన ర్యాలీ కేవలం



అశేష జనవాహిని మధ్య కాకులమర్రి శ్రీలత గెలుపు కోసం లక్ష్మణ బాబు తమ్ముడు కాకులమర్రి ప్రదీప్ డప్పు వాయిస్తూ ప్రచారం



సర్పంచ్ పదవికి పోటీ చేసే అభ్యర్థి కోసం జరిగిన ర్యాలీ లేదు ఏదో పెద్ద పెను మార్పు కి నాంది పలికేలా సాగింది.వచ్చిన జనం ఏదో ఆశించి వచ్చినట్టు లేదా తమ నాయకుడి గెలుపు తమ చేతుల్లో ఉండడం అదృష్టంగా భావించినట్టు ఉంది,గ్రామ ప్రజల గుండెల్లో ఉన్న నమ్మకం, ఆశలు, అభివృద్ధిపైన ఉన్న తపన స్పష్టంగా వినిపించిన అరుదైన మెగా జనసంద్రం. సర్పంచ్ అభ్యర్థి కాకులమర్రి శ్రీలత-నాయకుడు లక్ష్మణ్ బాబు పట్ల ప్రజలు వ్యక్తం చేసిన అఖండ మద్దతు ఏటూరునాగారం చరిత్రలో కొత్త పుటను రాసింది.

### నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇళ్లు కట్టించిన చరిత్ర మా కుటుంబానికి ఉంది
### -కాకులమర్రి లక్ష్మణ బాబు

“మా తాత గోపాల్ రావు, మా నాన్న చక్రధర్ రావు సర్పంచిగా ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి ఈ గ్రామం చూసింది. నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇళ్లు కట్టించిన చరిత్ర మా కుటుంబానికి ఉంది. మేము లోకల్ కాదు అనేవారికి ఒకటే సమాధానం... ఏటూరునాగారంతో మాకు ఏడు తరాల అనుబంధం ఉంది. ప్రజాసేవే మా ధ్యేయం మాకు పోటీ అభివృద్ధి పైనే తప్ప వ్యక్తుల పైన కాదన్నారు.వేలాదిగా తరలివచ్చిన గ్రామస్తులతో ర్యాలీ భారీ విజయంగా మారింది. ప్రతి వీధి నుంచీ, ప్రతి ఇంటి నుంచీ స్వచ్ఛందంగా వచ్చిన ప్రజలతో అభివృద్ధిని కోరుకునే ప్రజల నిజమైన శక్తి ఇదే” అని లక్ష్మణ్ బాబు అభిప్రాయపడ్డారు. కాకులమర్రి శ్రీలతను భారీ మెజారిటీతో గెలిపించండి. అభివృద్ధి అంటే ఏమిటో ఏటూరునాగారం ప్రజలకు చూపించడం మా లక్ష్యం అని అన్నారు కాకులమర్రి శ్రీలతను భారీ మెజారిటీతో గెలిపించండి గ్రామం పక్కా ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతాం అని బాబు స్పష్టం చేశారు. ప్రచారం సమయంలో పలువురు ప్రజలు ఇంటి నంబర్ కోసం పంచాయతీలో వేలకు వేలు లంచాలు అడుగుతున్నారని వాపోయారని ఆయన తెలిపారు. “శ్రీలత గెలిచిన వెంటనే మీ దరఖాస్తులను పరిశీలించి, ఒక్క రూపాయి లంచా లేకుండా ఇంటికే కొరియర్ ద్వారా మీ ఇంటి నంబర్ అందజేస్తాం” అని హామీ ఇచ్చారు.

### యువతకు ఉద్యోగాల కోసం ప్రత్యేక ట్రైనింగ్ సెంటర్లు

గ్రామ యువత కోసం ప్రత్యేకంగా ఉద్యోగాల బాటలో నడిపే ట్రైనింగ్ సెంటర్లు ఏర్పాటు చేసి, ఉద్యోగ అవకాశాలు కల్పించే బాధ్యత తమదేనని తెలిపారు. గ్రామాన్ని ‘ఆదర్శ గ్రామం’గా తీర్చిదిద్దే ప్రణాళిక సైడ్ కాలువలు, కరెంట్ పోల్స్, సిసి రోడ్లు, పచ్చదనం, పరిశుభ్రత ప్రతి అంశంలో ఏటూరునాగారాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దే టార్గెట్ ఉన్నట్లు చెప్పారు. “పేదల అండగా నిలబడి, ప్రతి కుటుంబం అభివృద్ధి పథంలో నడిచేలా చర్యలు తీసుకుంటాం అన్నారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయ కులు, కార్యకర్తలు, మహిళలు, యువత భారీ సంఖ్యలో పాల్గొన్నారు.





# కాంట్రాక్టు ఉద్యోగులకు న్యాయం జరగదా?

- ముందు మమ్మల్ని బదిలి చేయండి.
- ఆరు నెలలు అయినా బదిలి ముచ్చట లేదు.
- తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగులు బదిలి సాధన సమితి.

**డిడి9వార్త /రామగుండం డిసెంబర్ 10:**

దాదాపు 13 సంవత్సరాలనుండి బదిలి లు లేక ఆదికారుల నాయకుల చుట్టూ తిరిగిన నేపథ్యంలో మర్చి నెలలో తెలంగాణ రాష్ట్ర విద్య శాఖ సెక్రట్రి, జిల్లా అంతర్ జిల్లా బదిలి చేయడానికి అనుమతించినారు, ఈ క్రమంలో రాష్ట్ర సమగ్ర శిక్ష ప్రాజెక్టు డైరెక్టర్ జులై నెలలో బదిలి కోరుకొనే సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగుల నుండి దరఖాస్తు లను స్వీకరించరు,దరఖాస్తు లు స్వీకరించి ఆరు నెలలు అయినా బదిలి లు చేయలేదు, దాదాపు ఆ ఉద్యోగులు రోజు ఉద్యోగ రిత్య వందల కిలోమీటర్లు ప్రయాణం చేస్తూన్నారు,ఉద్యోగ బదిలి చేయాండని కోరుకుంటున్న క్రమంలో ఫేస్ రికగ్నిజేషన్ సిస్టన్ని (ఎఫ్ ఆర్ ఎస్ ) అమలు చేస్తున్నాట్టు విద్యాశాఖ నుండి ఆదేశాలు రావడన్ని పుండు మిద కారం చల్లినట్టు ఆదికారుల వైఖరి ఉందని తెలంగాణ సమగ్ర శిక్ష

బదిలి ఉద్యోగులు వాపోతున్నారు. మాకు వచ్చేది తక్కువ జీతం 19500/ అందులో రోజు ప్రయాణనికి,ఇండ్ల కిరయి కట్టలేకపోతున్నామని,దూర ప్రయాణలు చేస్తున్న ఉద్యోగులు సమయానికి చేరుకోవాలన్న ఆత్రుతలో ప్రమాదాలు జరిగే అవకాశం లేకుండపోలేదు,

సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ బదిలి ని వెంటనే చేపట్టిన తర్వాత ఫేస్ రికగ్నిజేషన్ సిస్టన్ని అమలు చేయాలని వారు కోరుకుంటున్నారు.

# ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా..

- ప్రచార జోరు పెంచిన బి ఆర్ ఎస్ పార్టీ..

**_మణుగూరు.డిసెంబర్ 9 (డి డి 9వార్త) _**



స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా జరుగుతున్న ప్రచారం లో సోమవారం నాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలం లోని కూనవరం మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని పలు వార్డుల్లో వార్డు మెంబర్లు మరియు సర్పంచ్ అభ్యర్థి శ్రీమతి సకిని అశ్విని తో కలిసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, పినపాక నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు కలిసి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. తమ అమూల్యమైన ఓటును బ్యాటు గుర్తు పై వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా రేగా కాంతారావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు అని చెప్పి ప్రజలను మోసం చేసిందని,ఎన్నికలు వచ్చే సరికి మళ్ళీ అభివృద్ధి,సంక్షేమం అంటూ ప్రచారం చేస్తున్నారని, తన హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప ఈ రెండు సంవత్సరాల కాంగ్రెస్ పరిపాలనలో ప్రజలకు చేసింది ఏమీ లేదని ఆయన అన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే నియోజకవర్గం వ్యాప్తంగా బి ఆర్ ఎస్ సర్పంచ్ అభ్యర్థులతో పాటు, వార్డు మెంబర్లు అందరినీ అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు తో పాటు బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కుర్రి నాగేశ్వరరావు, టి బి జి కె ఎస్ నాయకులు ఊకంటి ప్రభాకర్ రావు, సర్పంచ్ అభ్యర్థి శ్రీమతి సకిని అశ్విని మరియు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మానేరు అలల్ని చెరిపుకుంటూ... ట్రాక్టర్‌పై ఆదివాసీ గ్రామానికి దూసుకెళ్లిన ఏసీపీ!

- గత ఎన్నికల సమయంలో మానేరు ఉప్పొంగడంతో ఓటు హక్కు వినియోగించుకొని గ్రామస్తులు.....
- మళ్లీ అలా జరగకూడదు అని ముందస్తుగా గ్రామంలోని పోలింగ్ బూత్ ఏర్పాటు....
- ఏసీపి మడత రమేష్...

**మంథని డిసెంబర్, 09 (డిడి 9 వార్త);**

మంథని నియోజకవర్గ పరిధిలోని ముత్తారం మండలం శాత్రాజ్‌పల్లె— మానేరు అవతలి అంచున ఉన్న ఆదివాసి గ్రామం. రోడ్డు సౌకర్యం లేదు. నిత్యజీవితానికే ఇబ్బందులు ఎదుర్కొనే గ్రామస్థులు ఎన్నికల సమయంలో అధికారుల సందర్శన అంటే కలలాంటిది. అయితే గోదావరిఖని ఏసీపీ మడత రమేష్ ఆ కల నిజం చేశారు.



**మానేరు ప్రవాహంలో సాహసయాత్ర**

మానేరు నదిలో నీటి ప్రవాహం ఉన్నప్పటికీ వెనక్కి తగ్గకుండా

“ఎలాగైనా గ్రామాన్ని చేరాలి… ఓటు విలువ వారికి చెప్పాలి”

అనే సంకల్పంతో ఏసీపీ రమేష్ ట్రాక్టర్‌పై ప్రయాణం ప్రారంభించారు. తీరాన ఉన్న గ్రామస్థులు ఆశ్చర్యంగా చూస్తుండగా, పోలీసు అధికారి ట్రాక్టర్‌ను నడుపుకుంటూ అలలను చీల్చుకుంటూ శాత్రాజ్‌పల్లెకు చేరుకున్నారు. ఈ దృశ్యం గ్రామ ప్రజలను విస్మయానికి గురిచేసింది.

**ఓటు విలువ… ఎన్నికల నియమావళిపై అవగాహన కోసం గ్రామానికి చేరుకున్న ఏసీపీ రమేష్:**

ఓటు హక్కు పవిత్రమైనది ఓటు అమ్మకూడదని, బయటి ప్రభావాలకు లొంగకూడదని డబ్బు, మద్యం పంపిణీ చట్టవిరుద్ధమని ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే తీసుకునే చర్యల గురించి స్పష్టంగా గ్రామస్థులకు తెలిపారు.

ఆదివాసీ పెద్దలు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో ఆయన చుట్టూ చేరి ఆసక్తిగా విన్నారు. పోలీసు అధికారిని తమ గ్రామంలో ప్రత్యక్షంగా చూస్తున్నామన్న ఆనందం గ్రామమంతా విరబూసింది.

“అధికారులంటే దూరం… కానీ ఇక్కడి వరకు వచ్చి మా మాట విన్నారు”

గ్రామస్థులు తమ సమస్యల గురించి— రోడ్డు లేమి, రవాణా ఇబ్బందులు, వైద్య సేవలు అందకపోవడం— వివరించారు. ఏసీపీ రమేష్ వాటిని పైస్థాయికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

**ప్రత్యేక ఆకర్షణ – ట్రాక్టర్‌పై ఏసీపీ!**

ఎన్నికల సందర్భంగా అధికారులు అనేక గ్రామాలు సందర్శించడం సాధారణమే. కాని నది దాటి, ట్రాక్టర్‌పై ప్రయాణించి ఒక చిన్న ఆదివాసీ గ్రామానికి చేరుకోవడం అరుదైన విషయం. అందుకే ఈ యాత్ర స్థానికంగా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.



## పేద బిడ్డ కు బి ఆర్ ఎస్, రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి ఆర్థిక చేయూత

**డిడి9వార్త /రామగుండం డిసెంబర్ 10:**

ఈరోజు బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు వి హెచ్ ఆర్ ఫౌండేషన్ అధినేత వ్యాల్ల హరీష్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ మంత్రివర్యులు, బిఆర్ఎస్ పార్టీ అగ్ర నాయకులు, సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు సమక్షంలో సిద్దిపేటలోని సురభి మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ సీట్ దక్కించుకొని ఆర్థికంగా సాయం కోసం ఎదురుచూస్తున్న ఒక దళిత బిడ్డ సౌజన్య కు కాలేజీ ఫీ కోసం లక్ష యాభై వేల రూపాయలు (1,50,000/) ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ సందర్భంగా హరీష్ రావు ఎంబిబిఎస్ విద్యార్థిని సౌజన్య కి శుభాకాంక్షలు తెలుపుతూ భవిష్యత్తులో ఎటువంటి అవసరం ఉన్న సిద్దిపేటలోని తన ఆఫీసులో సంప్రదించమని తెలుపుతూ ఆల్ ది బెస్ట్ చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమం లో మాజీ కార్పొరేషన్ చైర్మన్ డా.ఎర్రోళ్ల శ్రీనివాస్, సీనియర్ నాయకులు అభిలాష్ రంగినేని.పాల్గొనడం జరిగింది.



## డ్రం సీడర్ ద్వారా రైతులు పెట్టుబడి తగ్గించుకోవచ్చు

- కల్వచర్ల లో డ్రం సీడర్ తో నాట్లు వేయించిన వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్

**మంథని డిసెంబర్ 09 (డిడి9 వార్త);**

రామగిరి మండలంలోని కల్వచర్ల గ్రామంలో రైతు రాపెల్లి రమేష్ కు చెందిన వరి పొలంలో డ్రం సీడర్ ద్వారా వరి నాటు వేసే విధానాన్ని మండల వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్ పరిశీలించారు. ఈ సందర్భంగా డ్రం సీడర్ అనేది అనేది నాలుగు ప్లాస్టిక్ డ్రం లు కలిసిన పరికరం అని, డ్రం సీడర్ కు ఉన్న రంధ్రాల గుండా వరి విత్తనాన్ని వేసి నేరుగా విత్తుకోవచ్చని తెలిపారు. డ్రమ్స్ సీడర్ ద్వారా విత్తె వరి విత్తనాన్ని 24 గంటలు నానబెట్టి, 24 గంటలు మండే కట్టి, కొంచెం మొలక వచ్చిన విత్తనాన్ని డ్రం సీడర్లో వేసి ఒక వ్యక్తి సహాయంతో లాగితే ఆ రంధ్రాల గుండా విత్తనాలు 25 సెంటీమీటర్ల దూరంలో పడతాయని తెలిపారు. డ్రం సీడర్ ద్వారా నాటు వేసేటప్పుడు వరి పొలం దమ్ము అయిపోయిన తర్వాత ఎలాంటి నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని, పొలం ఎగుడు దిగుడు లేకుండా సమతలంగా ఉండాలని తెలిపారు

ఈ విధానం ద్వారా ఉపయోగాలు నాటు వేసే కూలీల ఖర్చు తగ్గిపోతుంది. ఒక వ్యక్తి సహాయంతో డ్రం సీడర్ను లాగవచ్చు.

విత్తన ఖర్చు తగ్గిపోతుంది. కేవలం 10 నుండి 12 కేజీల విత్తనం సరిపోతుంది.

నీరు ఆదా అవుతుంది.

దిగుబడి నాటు వేసే రకాల తో సమానంగా వస్తుందని తెలిపారు. కార్యక్రమంలో సందర్శనలో రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా సోనియాగాంధీ 79 వ జన్మదిన వేడుకలు

**డిడి9వార్త /రామగుండం డిసెంబర్ 10:**

ఈరోజు ప్రధాన చౌరస్తాలో ఏఐసిసి అగ్రనేత తెలంగాణ ప్రదాత శ్రీమతి సోనియా గాంధీ 79 వ జన్మదినాన్ని పురస్కరించుకొని గోదావరిఖని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నగర కాంగ్రెస్ అధ్యక్షులు బొంతల రాజేష్ పాల్గొని కేక్ కటింగ్ చేయడం జరిగింది అనంతరం బొంతల రాజేష్ కొలిపాక సుజాత మాట్లాడుతూ. సోనియాగాంధీ రాజకీయ జీవితంలో 22 ఏళ్ల పాటు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా సేవలు అందించిన సోనియా గాంధీ లౌకిక వాదానికి కట్టుబడుతూ నెహ్రూ ఇందిరాగాంధీ రాజీవ్ గాంధీ వారసత్వాన్ని కొనసాగించారు ప్రధానమంత్రి కావాలనే యావత్ దేశం కాంగ్రెస్ పార్టీ కోరిన సోనియా గాంధీ సున్నితంగా తిరస్కరించారు దేశ అభివృద్ధికి సమాచార హక్కు చట్టం ఉపాధి హామీ పథకాన్ని తీసుకురావడానికి ఎంతోకృషి చేశారు చట్టసభల్లో మహిళా రిజర్వేషన్ బిల్లు పెట్టారు ప్రజాసేవ పట్ల ఆమె చూపించిన నిబద్ధత దేశ సమగ్రత కోసం తీసుకున్న నిర్ణయాన్ని బలహీన వర్గాల సాధికారత కోసం చేసిన కృషి అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలిచిందన్నారు తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించిన సోనియా గాంధీ కి తెలంగాణ ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలియజేయడం జరిగిందన్నారు.



ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు కాల్వ లింగస్వామి, కొలిపాక సుజాత మల్లయ్య, ముస్తఫా, గట్ల రమేష్, తానపర్తి గోపాల్ రావు, బొమ్మక రాజేష్, కొప్పుల శంకర్, యుగంధర్,అనుమ సత్యనారాయణ, సింహాచలం, చుక్కల శ్రీనివాస్, ఆడెపు రవి, గుండేటి శంకర్, సాంబమూర్తి, దొంత శ్రీనివాస్, కొమ్ము వేణు, మాలం మధు, బాబుమియా, కుంట సది, సత్య ప్రసాద్, నజీముద్దీన్, గడ్డం శ్రీనివాస్, దాసరి విజయ్, సన్నీ, గజ బింకర్ బాబు, చొప్పరి శ్రీనివాస్, శ్రీనివాసరెడ్డి,అల్లి శంకర్, గఫూర్, టైలర్ సత్తి, ఇండ్ల ఓదెలు, బొంతల లచ్చన్న, రవి యాదవ్, గుడికందుల రవి, బందే భూషణ్ గౌడ్, నేరెళ్ల రమేష్, సమ్మెట స్వప్న ఆంజనేయులు తో పాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# 150 మంది కృష్ణవేణి స్కూల్ పిల్లల ఆర్థిక సహాయం

**డిడి9వార్త /రామగుండం డిసెంబర్ 10:**

ఈరోజు స్థానిక వీర్ల పల్లె లో గల ఈశ్వర కృప వృద్ధాశ్రమానికి కృష్ణవేణి గ్రూప్ ఆఫ్ స్కూల్స్, సెంటనేరీ కాలనీ (యూ కే జి)పిల్లలు సుమారు 150 మంది ఈశ్వర కృప వృద్ధాశ్రమాన్ని కరస్పాండెంట్ సి హెచ్ . తిరుపతి రెడ్డి మరియు ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సందర్శించడం జరిగినది. చిన్నారులు ఆశ్రమ వాతావరణాన్ని ఆస్వాదించడమే కాకుండా ఆశ్రమంలో ఉన్న వృద్ధులలో తమ నానమ్మ మరియు తాతయ్యలను చూసుకొని వారితో మమేకం కావడం జరిగినది. అంతే కాకుండా ఆశ్రమ ఆవరణలో ఉన్న గోషాలను మరియు ఇతర పెంపుడు జంతువులను చూసిన విద్యార్థులు ఆనందించారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో అధ్యక్షులు పీటీ స్వామి మాట్లాడుతూ.కృష్ణవేణి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ పారిశ్రామిక ప్రాంతంలో విద్యాభివృద్ధికి చేస్తున్న ప్రయత్నాన్ని కొనియాడుతూ పిల్లల మానసిక, శారీరక అభివృద్ధికి కృషి చేస్తున్న కరస్పాండెంట్ తిరుపతిరెడ్డి కృషిని అభినందించారు పాఠశాల కరస్పాండెంట్ వృద్ధాశ్రమం కొరకై విద్యార్థులచే సేకరించబడిన 10,000/ రూపాయల విరాళాన్ని రూపంలో ఆశ్రమానికి అందించడం తోపాటు ఆశ్రమ వాసులకు భోజన కార్యక్రమము ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో వృద్ధాశ్రమ డైరెక్టర్లు జి.సత్తయ్య, ఎల్ మాధవ రెడ్డి,మరియు ఆశ్రమ సలహాదారు సీతారాం రెడ్డి, మరియు పాఠశాల ఉపాధ్యాయులు బి ప్రశాంతి,మంజుల, సంధ్య, అనిత, ప్రవంతి, స్వాతి, అనూష, మౌనిక అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ లో పెరిగిన చలి తీవ్రత..

- **రాష్ట్రమంతటా కనిష్ట ఉష్ణోగ్రతలు..**
- **రాబోయే వారం రోజులు మరింత జాగ్రత్తగా ఉండాలని హెచ్చరిక...**



**మణుగూరు.డిసెంబర్9 (డి డి 9వార్త)**

తెలంగాణ లో చలి పంజా విసురుతోంది. మరో వారం రోజుల పాటు ఉష్ణోగ్రతలు భారీగా పడిపోనున్నాయని భారత వాతావరణ శాఖ (ఐ ఎమ్ డి) హెచ్చరించింది. ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. ఉత్తర భారతదేశం నుండి చలిగాలుల తీవ్రత పెరగడంతో తెలంగాణ రాష్ట్రం అంతటా చలి తీవ్రత ఎక్కువ అవుతోంది. శీతల గాలులు, తక్కువ ఉష్ణోగ్రతలు ప్రజలను వణికిస్తున్నాయి.

**గజ గజ వణుకుతున్న తెలంగాణ..**

తెలంగాణ లో చలి తీవ్రత బాగా పెరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా కనిష్ట ఉష్ణోగ్రతలు 10 డిగ్రీల సెల్సియస్ కంటే దిగువకు పడిపోయాయి.ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాల ప్రజలు ఈ చలికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.గతేడాది ఇదే సమయంలో రాష్ట్రంలో కనిష్ట ఉష్ణోగ్రతలు 12.1 డిగ్రీలు గా ఉంది. కానీ ఈ ఏడాది దానికంటే దాదాపు 5 డిగ్రీలు తక్కువ ఉష్ణోగ్రతలు నమోదు అవుతుండడం గమనార్హం. ఉదయం వేళల్లో దట్టమైన పొగమంచు కురుస్తుంది. కొన్ని ప్రాంతాల్లో ఉదయం 7 గంటలు దాటుతున్నా సూర్యుడు కనిపించని పరిస్థితి నెలకొని వుంది.మరికొన్ని ప్రాంతాల్లో ఉదయం 10 గంటల వరకు చలి ప్రభావం ఉంటుంది. మళ్ళీ సాయంత్రం 4 గంటల నుండే చలి మొదలుకావడంతో ఇళ్ల నుంచి బయటకు రావాలంటేనే ప్రజలు గజ గజ వణుకుతున్నారు. మరీ ముఖ్యంగా వృద్ధులు, పిల్లలు రాత్రింబవళ్ళు స్వెట్టర్లతోనే ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. రాబోయే రోజుల్లో చలి తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా చంటి పిల్లలు, వృద్ధుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని వాతావరణ శాఖ అధికారులు సూచించారు.




# కాళేశ్వరం లో ఎన్నికల జిల్లా అధికారి ప్రత్యేక పూజలు

**కాళేశ్వరం డిసెంబర్ 9( డిడి 9 వార్త )**

దక్షిణ కాశిగా పేరుగాంచిన కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయంలో జిల్లా ఎన్నికల పరిశీలకుడు ఫణిందర్ రెడ్డి మంగళ వారం నాడు ప్రతేక పూజలు నిర్వహిచారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు అర్చక స్వాములు మర్యాదపూర్వక స్వాగతం పలికి స్వామి వారికి అభిషేకం నిర్వహించారు. అనంతరం అమ్మవారి ఆలయంలో అర్చన నిర్వహించారు. పూజల అనంతరం ఆలయ అర్చకులు స్వామివారి శేష వస్త్రాలతో సన్మానించి ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆయన వెంట మహాదేవపూర్ ఎంపీడీవో రవీంద్రనాథ్ కాళేశ్వరం ఎస్సై తమాషా రెడ్డి, ఆలయ అర్చక సిబ్బంది పాల్గొన్నారు.

# శిక్షణ తరగతులలో పాల్గొన్న ప్రిసైడింగ్ అధికారులు..

- **ఎన్నికల నిబంధనల అమలులో జాగ్రత్తలు వహించాలి.**

**డిసెంబర్ 09 డిడి 9 వార్త వెంకటాపురం.**

ములుగు జిల్లా వెంకటాపురం మండల పరిధి గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ప్రిసైడింగ్ అధికారులకు మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఎన్నికల నిర్వహణలో అనుసరించాల్సిన నియమ నిబంధనలు, పోలింగ్ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పోలింగ్ బూత్ ఏర్పాటు విధానం, ఈవీఎంల వినియోగం ఓటర్ల క్యూ లైన్ నిర్వహణ వంటి అంశాలపై విపులంగా శిక్షణ ఇచ్చారు. మండలంలోని 18 గ్రామ పంచాయతీలలో ఈనెల 17వ తేదీన ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో మొత్తం 166 పోలింగ్ కేంద్రాలకు ప్రిసైడింగ్ అధికారులను నియమించినట్లు అధికారులు తెలిపారు. అదనంగా 34 మందిని రిజర్వుగా సిద్ధంగా ఉంచినట్లు పేర్కొన్నారు. పోలింగ్ బూత్ లలో విధులు నిర్వహించే అధికారులు ఈనెల 15,16 తేదీల్లో తప్పనిసరిగా హాజరై రిపోర్ట్ చేయాలని ప్రత్యేక ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ములుగు జిల్లాలోని వివిధ మండలాల నుండి నియమితులైన ప్రిసైడింగ్ అధికారులు ఒక్కరోజు శిక్షణ తరగతుల్లో పాల్గొని ఎన్నికల నిర్వహణపై అవగాహన పొందాలని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని స్పెషల్ ఆఫీసర్ సంజీవరావు, ఎంపీడీవో రాజేంద్రప్రసాద్, మండల తాసిల్దార్ వేణుగోపాల్, మండల విద్యాధికారి సత్యనారాయణ తదితర అధికారులు పర్యవేక్షిస్తూ... పాల్గొన్న అధికారులకు సూచనలు అందించారు. మరో వైపు వెంకటాపురం మండలం లోని 18 పంచాయతీలలో వేసిన నామినేషన్ల ఉప సంర హణ అనంతరం మిగిలిన సర్పంచ్ మరియు వార్డు సభ్యులకు ఎన్నికల గుర్తులను అధికారులు ప్రకటించారు. అభ్యర్థులు వారి మద్దతుదారులు తమకు కేటాయించిన గుర్తులను ఆసక్తిగా తెలుసుకున్నారు, అనంతరం గుర్తులను సోషల్ మీడియా వేదిక ద్వారా ఓటర్లకు పంచుకోవడం జరిగింది.




## సర్పంచ్ ఎన్నికల హీట్... మంథని నియోజకవర్గం

# నాలుగు మండలాల్లో హడావిడి, ప్రలోభాల పర్వం

- **మంగళవారం ముగిసిన ప్రచారాలు...**

**మంథని డిసెంబర్ 09 (డిడి 9 వార్త):**
ఈనెల 11న నిర్వహించనున్న స్థానిక సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో మంథని నియోజకవర్గంలోని మంథని, ముత్తారం, రామగిరి, కమాన్‌పూర్ మండలాలు రాజకీయంగా ఉత్కంఠభరితంగా మారాయి. ప్రచారం ముగిసే రోజులు దగ్గరపడుతుండటంతో ప్రతి గ్రామం హడావిడితో నిండిపోయింది. ఓటర్లను తమవైపు తిప్పుకోవడం కోసం అభ్యర్థులు పడే పాట్లు, జరుగుతున్న ప్రలోభాలు, రాత్రి రహస్య రాజకీయాలు మొత్తం ఒక భారీ రాజకీయ నాటకాన్ని పోలి ఉన్నాయి.




**మంథని మండలంలో... పెద్ద గ్రామాల్లో భారీ ప్రచారం, రాత్రివేళల్లో ప్యాకెట్ల జోరుమోరం**

మంథని మండలం ఎప్పటిలాగే హాట్‌స్పాట్‌గా మారింది. పెద్ద గ్రామాలైన మంథని గ్రామపంచాయతీ పరిధిలో, పలు గ్రామాల్లో ప్రచారం మోత మోగుతోంది. అభ్యర్థులు బడా బడా బృందాలతో ఇంటింటా తిరుగుతుండగా, యువతను ఆకర్షించేందుకు బైక్ ర్యాలీలు, మహిళా సంఘాలతో ప్రత్యేక సమావేశాలు చేస్తున్నారు. ఇక రాత్రివేళల్లో మాత్రం పరిస్థితి వేరేలా కనిపిస్తోంది——ఎన్నికల కోడ్ ఉన్నా కూడా డబ్బు పంపిణీ, మద్యం సీసాల కదలికలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. గ్రామాల్లో వర్గ వైరం కూడా పెరుగుతూ ఉండటంతో, "ఎవరికి ఓటు వేస్తే అదే మా కుల గౌరవం" అన్న నినాదాలతో సమీకరణాలు బలపడుతున్నాయి. మంథని మండలం మొత్తం ఇప్పుడు బాహుబలి స్థాయి పోటీని ప్రత్యక్షంగా చూస్తోంది.

**ముత్తారం మండలంలో... చిన్న గ్రామాల్లో భారీ ప్రలోభాలు, పెద్దలపై ఒత్తిడి**

ముత్తారం మండలం ఎప్పుడూ ఎన్నికల సమయంలో ప్రశాంతంగా కనిపిస్తుందనే భావన ఉందిగాని... ఈసారి పరిస్థితి భిన్నంగా ఉంది. ఓడేడు, ముత్తారం, అడవి శ్రీరాంపూర్, మానేరు అవతలిప్రాంతం, సత్రాజ్ పల్లె వంటి గ్రామాల్లో అభ్యర్థులు భారీగా డబ్బు-మద్యం వినియోగించేందుకు సిద్ధమై ఉన్నట్లు గ్రామస్థులు చెప్పుకుంటున్నారు. ప్రత్యేకంగా చిన్న, బలహీన వర్గాల గ్రామాల్లో ప్రలోభాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఏ అభ్యర్థి పెద్దవారిని తనవైపు తిప్పుకుంటే మొత్తం గ్రామం ఓటు ఒకేసారి తన బుట్టలో పడుతుందనే లెక్కతో పెద్దల ఇంటి వరకూ అనుచరుల పరుగు సాగుతోంది. కొన్ని గ్రామాల్లో రాత్రి వేళల్లో గుమ్మం దగ్గరే ప్యాకెట్లు అందజేస్తున్న ఘటనలు రికార్డవుతున్నాయి. "ఈసారి గెలుపు మా అదృష్టం కాదు, మా పరువా" అన్న భావనతో అభ్యర్థులు నానా తంటాలు పడుతున్నారు.

రామగిరి మండలంలో... ప్రతిష్ఠ కోసం పోరు, ప్రతి ఓటు కోసం తీవ్ర జోరంతా రామగిరి మండలంలో ఈసారి సర్పంచ్ ఎన్నికలు ఎన్నడూలేని రీతిలో ప్రతిష్ఠాత్మకంగా మారాయి. లద్నాపూర్, నాగ పెల్లి ఎక్స్ రోడ్, రత్నాపూర్, కల్వచర్ల వంటి గ్రామాల్లో పోటీ తీవ్రంగా ఉండటంతో అభ్యర్థులు ప్రతి ఓటు కోసం రోజూ రాత్రీ ప్రచారంలో మునిగిపోయారు. కొన్ని గ్రామాల్లో గృహిణులకు ప్రత్యేక విందులు, మహిళలకు చిన్న బహుమతులు ఇచ్చే ప్రయత్నాలు సాగుతున్నాయి. అంతేకాక, యువతను లాగుకోవడానికి డీజే బైక్ ర్యాలీలు, బ్యాచ్‌వారీ మీటింగ్‌లు కూడా చేస్తున్నారు.

**రామగిరి మండలంలో ఒక ప్రత్యేక విషయం ఏమిటంటే—**

ఇక్కడ వర్గ రాజకీయాలు కన్నా వ్యక్తిగత వైరం, మర్యాద ప్రతిష్ఠలు ఎక్కువ ప్రభావం చూపుతున్నాయి. ఒకే కుటుంబానికి చెందిన సభ్యులు వేర్వేరు వార్డుల్లో పోటీ చేయడం, వేరే గ్రూపులను సమీకరించడం ఉత్కంఠను మరింత పెంచుతోంది.

కమాన్‌పూర్ మండలంలో... ప్రత్యర్థుల ఇంటి ముందే రాత్రి క్యాంపులు, పులుమాట్ల పరంపర

కమాన్‌పూర్ మండలం ఎన్నికల వేడికి కేంద్ర బిందువుగా మారింది. గుండారం, కమాన్‌పూర్, సిద్ధపల్లె, జూలపల్లి గ్రామాల్లో ప్రచారం చివరి దశకు చేరడంతో రాజకీయ రంగం మరింత ఉత్కంఠగా మారింది.

కొన్ని గ్రామాల్లో అభ్యర్థులు ప్రత్యర్థుల బలహీనతలను టార్గెట్ చేస్తూ రాత్రివేళల్లో ప్రభావవంతమైన ఓటర్ల ఇళ్ల వద్దే క్యాంపులు వేసి మాట్లాడుతున్నారు.

కొన్ని ప్రాంతాల్లో మద్యం సీసాల టోకెన్లు, మరికొన్ని చోట్ల నోట్లు పంపిణీ... ఈ పనుల్లో మధ్యవర్తులు ముఖ్య పాత్ర పోషిస్తున్నారు.

ముఖ్యంగా కమాన్‌పూర్ కేంద్ర గ్రామంలో పెద్దల నిర్ణయం మొత్తం ఎన్నికల ఫలితాన్ని మార్చే ప్రభావం చూపుతుండటంతో పెద్దలను మెచ్చుకునే పులుమాట్ల పోటీ తారస్థాయి చేరింది.

**మొత్తంగా... మంథని నియోజకవర్గం రాజకీయంగా మండి మండి మండుతోంది**

**నాలుగు మండలాలన్నీ కలిపి చూస్తే—**

ప్రలోభాల పర్వం
రాత్రివేళల్లో రహస్య పంచాయతీలు
వర్గ-కుల సమీకరణాలు
పెద్దల నిర్ణయాలు
బైక్ ర్యాలీల సందడి

ఇలా అన్ని గ్రామాలు ఎన్నికల హీట్‌తో మంటల్లో మాదిరిగా కనిపిస్తున్నాయి. ఈనెల 11న పోలింగ్‌తో ఈ రాజకీయ రగడ ఎటు తిరుగుతుందో చూడాలి. ఓటర్ల తీర్పే ఇప్పుడు ప్రతి అభ్యర్థి భవితవ్యాన్ని నిర్ణయించబోతుంది.



## మంథనిలో ఘనంగా తెలంగాణ విజయ్ దివస్...

**మంథని డిసెంబర్ 09 (డిడి9 వార్త);**
తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియలో కీలక మలుపు తిరిగిన డిసెంబర్ 9న 'విజయ్ దివాస్ గా ఘనంగా నిర్వహించుకున్నారు.బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపులో బాగంగా మంగళవారం మంథని పట్టణంలోని బారత రాజ్యాంగ నిర్మాత డా,బీఆర్ అంబేద్కర్, పాత పెట్రోల్ బంక్ సమీపంలోని తెలంగాణ తల్లి విగ్రహాలకు మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పూలమాలలు వేసి వేడుకలను నిర్వహించారు. ఆనాడు తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలోబాగంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షకు తలొగ్గి, కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించిన రోజే డిసెంబర్ 9 అని అన్నారు. నవంబర్ 29న దీక్షా దివస్ ను విజయవంతం చేసినట్లే, కేసీఆర్ 11 రోజుల దీక్ష ఫలించిన డిసెంబర్ 9ని విజయం సాధించిన రోజుగా విజయ్ దివాస్' పేరుతో పండుగలా జరుపుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. డిసెంబర్ 09న 60 సంవత్సరాల తెలంగాణ ఆకాంక్షకు కేసిఆర్ ఆమరణ నిరాహార దీక్ష వలన ఒక రూపం వచ్చిందని ఆయన ఈ సందర్బంగా తెలిపారు. ఆనాడు మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణ కోసం చేసిన త్యాగాన్ని గుర్తుచేస్తూ, ప్రత్యేక రాష్ట్ర ప్రకటన సిద్ధించిన రోజును సంబరంగా జరుపుకోవడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు.



## కాళేశ్వరం లో ఎన్నికల అబ్జర్వర్ పర్యటన

**కాళేశ్వరం డిసెంబర్ 9 ( డిడి 9 వార్త )**
భూపాలపల్లి జిల్లా ఎన్నికల అబ్జర్వర్ ఫణింద్ర రెడ్డి మంగళవారం నాడు మహదేవపూర్ మండలం లోని కాలేశ్వరంలో పర్యటించారు. రెండవ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్బంగా అంతర్రాష్ట్ర చెక్ పోస్టు వద్ద ఏర్పాటుచేసిన గణాంక పర్యవేక్షణ టీమ్స్ కేంద్రాన్ని సందర్శించినారు ఈ సందర్భంగా టీం బృంద సభ్యులతో ఆయన మాట్లాడుతూ మహారాష్ట్ర నుండి తెలంగాణలోకి వచ్చే ప్రతి ఒక్క వాహనాన్ని క్షుణ్ణంగా పరిశిలించాలని, వాహనాలలో ప్రభుత్వం నిర్దేశించిన మొత్తం కంటే ఎక్కువ మొత్తంలో డబ్బులు కలిగి ఉండి సరియైన సాక్షాలు లేకుండా డబ్బులు ఉన్నచో ఎన్నికల కమిషన్ నిబంధన మేరకు సీజు చేయాలని ఆదేశించారు. అనంతరం మెట్‌పల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి పోలింగ్ కేంద్రంలో ఉన్న వసతులు పరిశీలించారు. త్రాగునీరు, కరెంటు, మూత్రశాలల వంటి వసతులు తప్పకుండా ఉండాలని పంచాయతీ కార్యదర్శి కి సూచించారు. ఎన్నికల కమిషన్ నిబంధన మేరకు ప్రతి ఒక్కరూ ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా జాగ్రత్తగా విధులు నిర్వహించాలని సిబ్బందిని ఆదేశించారు.ఆయన వెంట మహదేవపూర్ ఎంపీడీవో రవీంద్రనాథ్ , కాళేశ్వరం ఎస్సై తమాషా రెడ్డి, , కాళేశ్వరం పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీ తోనే గ్రామాల అభివృద్ధి..

- **గ్రామ స్వరాజ్యం కాంగ్రెస్ తోనే సాధ్యం..**

**మణుగూరు.డిసెంబర్9 (డి డి 9వార్త)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలం లోని కూనవరం మేజర్ గ్రామ పంచాయతీలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారం ముమ్మరంగా కొనసాగుతోంది. పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆదేశానుసారం ఈరోజు కూనవరం, పి వి కాలనీ, బొంబాయి కాలనీ,NTR నగర్ తదితర ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, సర్పంచ్ అభ్యర్థి శ్రీమతి ఏనిక శ్వేత, వార్డు సభ్యులు మరియు గ్రామస్థులు ప్రచారం నిర్వహించారు. సి పి ఐ పార్టీ బలపరచిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిని మరియు వార్డు సభ్యులను అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని వారు విజ్ఞప్తి చేశారు.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాలలో జరిగిన అభివృద్ధి ,అమలవుతున్న సంక్షేమ పథకాలను దృష్టిలో ఉంచుకుని కాంగ్రెస్ పార్టీ బలపరుస్తున్న అభ్యర్థులను అత్యధిక మెజారిటీ తో గెలిపించుకొని గ్రామాభివృద్ధికి బాటలు వేసుకోవాలని వారు తెలిపారు.

సర్పంచ్ అభ్యర్థి శ్రీమతి ఏనిక శ్వేత మాట్లాడుతూ..గ్రామంలోని ప్రజలకు సేవ చేసుకునే అదృష్టం కాంగ్రెస్ నాయకులు కల్పించారని ప్రజలందరూ ఆశీర్వదించి తనను గెలిపిస్తే స్వార్థం లేకుండా స్వచ్ఛమైన గ్రామ పరిపాలన అందిస్తానని,అభివృద్దే ప్రధాన ధ్యేయంగా పనిచేస్తానని,



గ్రామ పెద్దలు మరియు ప్రజలందరి సహాయ సహకారాలతో కూనవరం పంచాయతీని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్తానని ప్రజలకు ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, వార్డు సభ్యులు, మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

DD9 Vaartha

బుధవారం 10-12-2025

# తెలంగాణ స్ఫూర్తి తరాల పాటు వికసించాలి

- **కలెక్టర్ రాహుల్ శర్మ**



**భూపాలపల్లి డిసెంబర్ 9( డిడి 9 వార్త )**

తెలంగాణ స్ఫూర్తి తర తరాలపాటు వికసించాలని కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. ఐడిఓసి కార్యాలయ ప్రాంగణం లో ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని మంగళవారం నాడు ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలలో ఐక్యత, ఆత్మగౌరవాన్ని పెంపొందించే ప్రతీకగా తెలంగాణ తల్లి నిలుస్తుందని పేర్కొన్నారు.తెలంగాణ అభివృద్ధిలో ప్రతి వ్యక్తి పాత్ర ఎంతో ముఖ్యమని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆర్డిఓ రవి, అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శాంతియుత ఎన్నికల కోసం సెక్షన్ 163 అమలు

- **ఉద్రిక్తతలకు తావు లేకుండా కఠిన చర్యలు: సీపీ అంబర్ కిషోర్ ఝా**

**పెద్దపల్లి బ్యూరో, డిసెంబర్ 09 (డిడి9 వార్త):**

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో డిసెంబర్ 11న జరగనున్న గ్రామపంచాయతీ తొలి విడత ఎన్నికల నేపథ్యంలో, పెద్దపల్లి జోన్‌లోని కాల్వ శ్రీరాంపూర్, కమాన్‌పూర్, రామగిరి, మంథని, ముత్తారం మండలాలతో పాటు మంచిర్యాల జోన్‌లోని దండేపల్లి, జన్నారం, లక్షెట్టిపేట మండలాల్లో సెక్షన్ 163 బి.ఎన్.ఎస్.ఎస్. యాక్ట్ అమల్లో ఉంటుందని పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ప్రకటించారు. డిసెంబర్ 9 సాయంత్రం 5 గంటల నుండి ఫలితాలు వెలువడే వరకు ఈ ఆంక్షలు అమల్లో ఉండనున్నాయని తెలిపారు. ఈ సమయంలో నలుగురికి మించి గుంపులుగా చేరడం పూర్తిగా నిషేధం. రెచ్చగొట్టే వ్యాఖ్యలు, ఉద్రిక్త వాతావరణం సృష్టించే చర్యలు, గొడవలకు దారితీసే ప్రవర్తన లాంటి వాటిపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీపీ హెచ్చరించారు. విధిలో ఉన్న పోలీస్, ఫారెస్ట్ అధికారులు, కేంద్ర బలగాలు, హోంగార్డులు, ఎస్పిఓలకు మాత్రం ఈ నిబంధనలు వర్తించవని తెలిపారు. అనుమతిలేకుండా ఊరేగింపులు, ర్యాలీలు, సమావేశాలు నిర్వహించడం నిషేధం. పోలింగ్ కేంద్రాలకు ఒక కిలోమీటర్ పరిధిలో కర్రలు, కత్తులు, తుపాకులు వంటి మారణాయుధాలతో సంచరించడం పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు. తాత్కాలిక షామియానాలు, పందిళ్లు ఏర్పాటు చేయాలన్నా అనుమతి తప్పనిసరి. మైకులు, లౌడ్‌స్పీకర్ల ద్వారా పాటలు ప్రసారం చేయడం, వర్గ వైరం రెచ్చగొట్టే ప్రసంగాలు చేయడం కూడా నిషేధం. చట్టబద్ధమైన అధికారాన్ని ధిక్కరించే విధంగా ప్రకటనలు, ప్లకార్డులు, గుర్తులు ప్రదర్శించడం చట్టవ్యతిరేకమని సీపీ అంబర్ కిషోర్ ఝా తెలిపారు.



# ఖబర్దార్ పుట్ట మధు

- **మంథనిలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక మతిభ్రమించింది**
- **మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆయిలి ప్రసాద్**




**మంథని డిసెంబర్ 09 (డిడి 9 వార్త):**

మంథని పట్టణంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు లేక అసత్యపు ప్రచారాలు చేస్తూ పూట గడుపుతున్నాడని నాయకులు ఆయిలి ప్రసాద్, సింగల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, ప్రచార కమిటీ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్ మాజీ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎరుకల ప్రవీణ్ మాట్లాడుతూ* నిన్నటి రోజున మంథనిలోని సాఫ్ట్వేర్ కంపెనీలోకి వెళ్లి పుట్ట మధు ప్రెస్ మీట్ పెట్టడం హాస్యాస్పదం ఎందుకంటే మన మంథని మారుమూల ప్రాంతంలో ఒక సాఫ్ట్వేర్ కంపెనీ నెలకొల్పి ఇక్కడ ప్రాంత యువతకు ఉద్యోగాలను కల్పించాలని ఉద్దేశం తోటి రాష్ట్ర ఐటీ,పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఎంతో కృషి చేస్తూ కంపెనీలను మంథని ప్రాంతానికి తీసుకురావాలని ఎంతో కష్టపడుతున్నారని ఇక్కడ యువత ఉపాధి లక్ష్యంగా శ్రీధర్ బాబు అంచలంచలుగా ఉద్యోగ కల్పనలో ముందుకు వెళ్తున్నారని టీ వర్క్స్ అనేది కొత్త కొత్త ప్రాజెక్టులను తీసుకువచ్చి యువతను గాని అగ్రికల్చరల్ రైతులను గాని కొత్త కొత్త పరికరాలను యంత్రాలను తయారు చేయడం వల్ల ఎంతో ఉపయోగపడతాయని వారన్నారు. కేసీఆర్, కేటీఆర్, హరీష్‌రావులు సిద్దిపేట గజ్వేల్ సిరిసిల్ల లాంటి ప్రాంతాల్లో సాఫ్ట్వేర్ కంపెనీలను పెట్టలేదని గుర్తు ఎరగాలని పుట్టమధుకు హితవు పలికారు. గ్లోబల్ సమ్మెట్ ద్వారా ఈ రాష్ట్రానికి కొత్త పెట్టుబడులను తీసుకువచ్చి పెద్ద ఎత్తున రాష్ట్ర అభివృద్ధికి పాటుపడాలని వారు ఎంతో కష్టపడుతున్నారని వివిధ దేశాల నుంచి పెట్టుబళ్లను తీసుకువచ్చి రాష్ట్రానికి ఆర్థికంగా ఎదగాలని చూస్తున్నారని వారన్నారు. పుట్ట మధు నీచమైన రాజకీయాలను మానుకొని ప్రజల్లోకి వెళ్లాలని ప్రజలు బుద్ధి చెప్పినా కూడా సిగ్గు లేకుండా మంత్రి శ్రీధర్ బాబు పైన గాని స్వర్గీయ శ్రీపాదరావు పైన గాని శ్రీనుబాబు పైన గాని తప్పుడు కూతలు కూస్తే నాలుక కోస్తామని నాయకులు అన్నారు. మంత్రి శ్రీధర్ బాబు ఈ ప్రాంతానికి మరిన్ని సాఫ్ట్వేర్ కంపెనీలను తీసుకువచ్చి ఈ ప్రాంత అభివృద్ధికి ఇక్కడ యువతకు ఉపాధి కల్పిస్తారని నాయకులు అన్నారు. గతంలో మీ ప్రభుత్వం వచ్చిన వెంటనే జేఎన్టీయూ నుండి తొలగించిన ఉద్యోగులను మరల తిరిగి మా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత అందరికీ ఉద్యోగాలు కల్పించడం జరుగుతుందని మీలాగా నీచ రాజకీయాలు చేసి పేదల కడుపు కొట్టమని గుర్తు ఎరగాలని వారన్నారు. స్థానిక గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో మీ యొక్క ఉనికిని చాటుకోవాలని ఎంత కారు కూతలు కూసినా కూడా ప్రజలు పట్టించుకునే స్థితిలో లేరని ఈ ప్రాంతం మంత్రి శ్రీధర్ బాబు తోనే అభివృద్ధి అవుతుందని వారందరికీ నమ్మకం ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బూడిద శంకర్,మండల యూత్ అధ్యక్షులు సాదుల శ్రీకాంత్, జిల్లా సోషల్ మీడియా అరెల్లి కిరణ్, టౌన్ బిసి సెల్ అధ్యక్షులు బండారి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.





# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం

- **సర్పంచ్ అభ్యర్థి గొంది సరిత బ్యాట్ గుర్తు కు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలి.**
- **ఊరట్టం గ్రామపంచాయతీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి గొంది సరిత బ్యాట్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలనీ ప్రచారం లో పాల్గొన్న తాడ్వాయి మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజ్.**
- **సారలమ్మ అమ్మవారి ఆశీర్వాదంతో సర్పంచ్ అభ్యర్థి గొంది సరిత గారి గెలుపు తథ్యం.....**
- **బీజేపీ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీ లో చేరిన తిర్రీ సమ్మయ్య , వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజ్.**
- **కాంగ్రెస్ పార్టీకి ఓటేద్దాము.... గ్రామ అభివృద్ధికి బాటేద్దాం.....**
- **ప్రచారంలో భారీగా తరలిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు.**
- **కోటే నరసింహులు లు కాంగ్రెస్ పార్టీ కి ఎలాంటి సంబంధం లేదు పార్టీకి విరుద్ధంగా పని చేసిన ప్రతి ఒక్కరిపై ఖచ్చితంగా సస్పెన్షన్ వేటు పడుద్ది.....**



**తాడ్వాయి ( డిసెంబర్ 09 డిడి 9 వార్త ) :-**

తాడ్వాయి మండలం, ఊరట్టం గ్రామ పంచాయితీ కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి గొంది సరిత గారి బ్యాట్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని తాడ్వాయి మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజ్ ప్రజలను కోరారు......

ఈ సందర్భంగా రాష్ట్ర మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ.... ప్రజాప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు సూచించారు. కాంగ్రెస్ పార్టీ గెలిస్తేనే గ్రామ అభివృద్ధి జరుగుతుందని , 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ తాడ్వాయి మండలానికి ఇలాంటి అభివృద్ధి చేయలేదని స్థానికంగా ఉన్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే కనిపిస్తారనీ వారి మాయ మాటలకు మోసపోవద్దని ప్రజలకు వివరించారు..

ఈ కార్యక్రమంలో మేడారం ట్రస్ట్ బోర్డు చైర్మన్ అరెం లచ్చు పటేల్ , మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్ర కోల తిరుపతి , సీతక్క యువసేన జిల్లా అధ్యక్షులు చర్ప రవీందర్ , యువజన నాయకులు చర్ప నేతాజీ , వార్డు మెంబర్ సభ్యులు కాక కిరణ్ , కాక రంజిత్ , ఎమ్మార్పీఎస్ నాయకులు గజ్జల ప్రసాద్ , జిల్లా, సోషల్ మీడియా టీం జాలిగపు జంపన్న , గజ్జల రాజశేఖర్ , మండల నాయకులు, మహిళా నాయకురాలు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు....

# ముగిసిన ప్రచార పర్వం...

- **మూగబోయిన మైకులు..**



**పినపాక, డిసెంబర్ 9 (డి డి 9 వార్త)ఆర్సి**

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో మండలం మొత్తం మీద నెలకొన్న ప్రచార జోరుకు ఇప్పుడు పూర్తిస్థాయి బ్రేక్ పడింది. ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం, నిర్ణీత గడువు ముగియడంతో ఎటువంటి పార్టీ, అభ్యర్థి లేదా కార్యకర్తలు ఇకపై ప్రచార కార్యక్రమాలు, ర్యాలీలు, సమావేశాలు, ఇంటింటా పర్యటనలు నిర్వహించరాదు. ఎవరు ఈ నిబంధనలను ఉల్లంఘించినా వారు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (MCC) ను అతిక్రమించినట్టే అవుతుందని అధికారులు హెచ్చరించారు. ఇక పరిశీలిస్తే, ప్రస్తుతం ఎన్నికల హడావిడి తారస్థాయికి చేరినప్పటికీ ప్రచార గడువు ముగిసిన వెంటనే గ్రామాల్లో, పల్లెల్లో, పట్టణాల్లో ప్రశాంత వాతావరణం నెలకొనేలా పోలీసులు విస్తృత బందోబస్తు ఏర్పాటు చేశారు. స్థానిక స్టేషన్ల నుండి ప్రత్యేక బృందాలు మోహరించబడగా, కీలక ప్రాంతాల్లో పికెటింగ్ ఏర్పాటు చేశారు. ప్రజాస్వామ్య ప్రక్రియకు ఎటువంటి భంగం కలగకుండా చట్టం, శాంతి భద్రతలను కట్టుదిట్టం చేశారు. ప్రచార ఆంక్షలు కేవలం బహిరంగ ప్రాంతాలకే కాకుండా సామాజిక మాధ్యమాలకు కూడా వర్తిస్తాయి. వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్ వంటి వేదికలలో ప్రచార వీడియోలు, అభ్యర్థుల పక్షాన షేర్ చేసే పోస్టులు, అభ్యర్థులను ప్రోత్సహించే వ్యాఖ్యలు కూడా నిబంధనలకు విరుద్ధమే. సామాజిక మాధ్యమాల పర్యవేక్షణకు ప్రత్యేక బృందాలను నియమించి, ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే వెంటనే చర్యలు తీసుకునేందుకు ఏర్పాట్లు చేశారు. మరోవైపు, అభ్యర్థులు ఇప్పుడు ప్రచారం ముగియడంతో పూర్తిగా ఓటర్ల తీర్పు కోసం ఎదురు చూస్తున్నారు. గడచిన కొన్ని రోజులుగా జరిగిన తీవ్ర ప్రచారం, ఇంటింటా పర్యటనలు, సభలు, ర్యాలీలు—— ఇప్పుడు వారి భవితవ్యం పూర్తిగా ఓటర్ల చేతుల్లో ఉంది. పోలింగ్ 11వ తేదీ గురువారం ఉదయం 7:00 గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం 1:00 గంటల వరకు కొనసాగుతుంది. ఓటింగ్ కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. వికలాంగుల కోసం ప్రత్యేక సదుపాయాలు, తాగునీరు, షెడ్లు, సీసీ కెమెరాలు వంటి ఏర్పాట్లను అధికారులు సమీక్షించారు.అధికారులు ప్రతి ఓటరు నిరభ్యంతరంగా వచ్చి ఓటు వేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఓటు హక్కు వినియోగించడం ప్రతి పౌరుడి బాధ్యత అని, ప్రజాస్వామ్యాన్ని బలపరిచే కీలక క్షణమిదేనని గుర్తుచేశారు. చివరిగా, శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరగడానికి అందరూ సహకరించాలని సూచించారు.

# జాతీయ ఐక్యతా శిబిరంలో మెరిసిన ఎన్ఎస్ఎస్ వాలంటీరు మహేశ్వరి

- **గుజరాత్‌లో జరిగిన ఎన్ఐసీ క్యాంప్‌లో పాల్గొన్న ఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థిని**





**పెద్దపల్లి బ్యూరో, డిసెంబర్ 09 (డిడి9 వార్త):**

గుజరాత్‌లోని సర్దార్ పటేల్ యూనివర్సిటీలో ఏడు రోజుల పాటు నిర్వహించిన జాతీయ ఐక్యతా శిబిరం (ఎన్ఐసి) లో పాల్గొన్న ఎన్ఎస్ఎస్ వాలంటీరు దుర్గం మహేశ్వరికి కళాశాలలో అభినందన సభను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి శాతవాహన విశ్వవిద్యాలయం ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ మరియు ఖని యూనివర్సిటీ పీజీ కళాశాల ప్రిన్సిపల్ డా. ఈ. మనోహర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎన్.ఎస్.ఎస్ విద్యార్థుల్లో ఐక్యతా భావం, క్రమశిక్షణ మరియు జాతీయతను పెంపొందించే వేదిక అని పేర్కొన్నడా. మనోహర్. ఎన్ఐసీ లో పాల్గొనడం ద్వారా దేశంలోని వివిధ సంస్కృతులు, భాషలు, సంప్రదాయాలను ఒకే వేదికపై అనుభవించే అవకాశం లభిస్తుందని చెప్పారు. "ఇలాంటి శిబిరాలు 'ఏక్ భారత్ - శ్రేష్ఠ్ భారత్' లక్ష్యాన్ని ప్రతిబింబిస్తాయి" అని అన్నారు. మహేశ్వరి ప్రదర్శించిన ప్రతిభ గోదావరిఖని యాస, తెలంగాణ సంస్కృతిని జాతీయ వేదికపై ప్రతిధ్వనింపజేసిన ఘనతను అందించిందని పేర్కొన్నారు. తల్లిదండ్రులకు ఇలాంటి సన్మానాలు అపూర్వమైన గౌరవాన్ని తెస్తాయని ఆయన అభినందించారు. సన్మాన గ్రహీత దుర్గం మహేశ్వరి మాట్లాడుతూ... ఎన్ఐసీ లో పాల్గొనే అవకాశం ఇచ్చిన శాతవాహన విశ్వవిద్యాలయం ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా. మనోహర్ గారికి, కళాశాల ప్రిన్సిపల్ కి నా హృదయపూర్వక ధన్యవాదాలు" అని తెలిపారు. క్యాంప్ భారతీయతలోని ఆప్యాయత, సౌహార్దం, ఐక్యతా భావాన్ని ప్రత్యక్షంగా అనుభవించే అనుభూతిని అందించిందని తెలిపారు. సర్దార్ పటేల్ యూనివర్సిటీ, స్టాచ్యూ ఆఫ్ యూనిటీ తనలో కొత్త ఉత్సాహాన్ని నింపాయని అన్నారు.

తదనంతరం ముఖ్య అతిథి డా. మనోహర్, మహేశ్వరి మరియు ఆమె తల్లిని పూలగుచ్ఛం, శాలువాతో సత్కరించి మెమెంటో అందజేశారు. తోటి వాలంటీర్లు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు.

# మౌలిక వసతుల సేవల్లో లోపాలు లేకుండా పర్యవేక్షించాలి

- **పారిశుధ్యం, నీటి సరఫరా, వీధి దీపాలపై వార్డు అధికారులకు సూచనలు**
- **నగర పాలక కమిషనర్ జె. అరుణశ్రీ**



**పెద్దపల్లి బ్యూరో, డిసెంబర్ 09 (డిడి9 వార్త):**

రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో మంగళవారం కమిషనర్ జె. అరుణశ్రీ వార్డు అధికారులతో సమావేశమై పారిశుధ్యం, నీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణపై సమీక్షించారు. సేవల అమలులో ఎలాంటి లోపాలు తలెత్తకుండా సమర్థవంతంగా పర్యవేక్షించాలని ఆమె ఆదేశించారు. రెండు పూటలా పారిశుధ్య విధానాన్ని కట్టుదిట్టంగా అమలు చేయాలని, చెత్త సేకరణ-రవాణా పర్యవేక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. నీటి సరఫరా నిర్ణీత సమయానికి విడుదల కావాలి, లీకేజీలు వెంటనే సరిచేయాలని, ప్రతి 15 రోజులకు ట్యాంకులు శుభ్రం చేయాలని ఆమె చెప్పారు. వీధి దీపాలు అన్ని వెలిగేలా చూసి, కొత్త స్తంభాలపై దీపాలు అమర్చడంలో ఆలస్యం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆస్తి పన్ను, నల్లా బిల్లు వసూళ్లు లక్ష్యానికి అనుగుణంగా పూర్తి చేయాలని సూచించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, జలశక్తి అభియాన్ కింద ఇంకుడు గుంతల ఫోటోలు ఆన్‌లైన్‌లో, నల్లా వినియోగదారుల వివరాలు అమృతమ్ యాప్‌లో అప్‌లోడ్ చేయాలని ఆమె తెలిపారు. సమావేశంలో అడిషనల్ కమిషనర్ మారుతీ ప్రసాద్, ఇంజనీర్ రామన్, సెక్రటరీ ఉమామహేశ్వరరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.




# గోడపత్రిక ఆవిష్కరణ

**భూపాలపల్లి డిసెంబర్ 9 ( డిడి 9 వార్త )**

ప్రభుత్వ సేవల్లో పారదర్శకత, నైతికతను పెంపొందించడం ద్వారా అవినీతి నిర్మూలనలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచే దిశగా అవినీతి నిరోధక శాఖ పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం నాడు ఐడిఓసి కార్యాలయంలో అవినీతి నిరోధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అవినీతి నిర్మూలన వాల్ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబరు 3వ తేదీ నుంచి 9వ తేదీ వరకు అవినీతి నిర్మూలన వారోత్సవాన్ని పురస్కరించుకుని వివిధ విభాగాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు.ప్రభుత్వ కార్యాలయాల్లో సేవలు పొందే ప్రతి పౌరుడు అవినీతి విషయమై జాగ్రత్తగా ఉండాలని, ఏదైనా అవినీతి ఘటనలు గమనించినప్పుడు వెంటనే అవినీతి నిరోధక శాఖకు తెలియచేయాలని సూచించారు. పారదర్శక పరిపాలనకు ప్రజల భాగస్వామ్యం అత్యంత ముఖ్యమని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగి తాను చేయాల్సిన ప్రభుత్వ సేవలకు లంచం అడిగితే ఎసిబి టోల్ ఫ్రీ నంబర్ 1064కు కాల్ చేయాలని సూచించారు.ఈ కార్యక్రమం లో ఎసిబి డిఎస్పీ సాంబయ్య, సిఐ రాజు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కరకగూడెం మండల ప్రజలకు నా హృదయపూర్వక నమస్కారాలు

- **పారదర్శక పాలన గ్రామాల అభివృద్ధి మన లక్ష్యం**
- **అధికార పార్టీకి ఓటేద్దాం అభివృద్ధికి బాటేద్దాం**
- **మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇక్బాల్ హుస్సేన్**

**కరకగూడెం డిసెంబర్ 9 డిడి 9 వార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలంలో డిసెంబర్ 11వ తేదీన అనగా గురువారం నాడు గ్రామ పంచాయతీ ఎన్నికలు జరుగుతున్నసందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఎన్నికలు మీ గ్రామాభివృద్ధికి మీ కుటుంబ భవిష్యత్తుకు ఎంతో కీలకమైనవి అని అన్నారు. మీ గ్రామాలలో ఎల్లప్పుడూ మీతో కలసి నిలబడి సమస్యలు పరిష్కరించి పేద బడుగు బలహీన వర్గాల ప్రజలతో పాలుపంచుకునే సరైన వ్యక్తిని ఎంచుకునే సరైన అవకాశం ఇది. కావున తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను దృష్టిలో పెట్టుకొని ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేస్తూ గ్రామాభివృద్ధి దిశలో ముందడుగు వేయడానికి మీరు తగిన నిర్ణయం తీసుకుని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ మరియు వార్డ్ మెంబర్ అభ్యర్థులను వారికి కేటాయించిన గుర్తులపై మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించగలరని కోరుకుంటున్నాను



## గ్యాస్ గుర్తుకు ఓట్ వేసి వార్డ్ మెంబెర్ గా భారీ మెజారిటీ తో గెలిపించి గ్రామం అభివృద్ధి కి సహకరించగలరు

- **కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు దేవులపల్లి రాజయ్య .**



**తాడ్వాయి ( డిసెంబర్ 09 డిడి 09 వార్త ) :-**

తాడ్వాయి మండలం ఊరట్టం గ్రామపంచాయతీ పరిధిలో 5వ వార్డ్ మెంబెర్ గా గ్యాస్ గుర్తుకు ఓట్ వేసి గెలిపించండి అని కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు దేవులపల్లి రాజయ్య అన్నారు గ్రామపంచాయతీ లో 35 సంవత్సరంల నుండి రాజకీయం లో కాంగ్రెస్ పార్టీ లో ఉండి వివిధ రకాలుగా సామాజిక సేవ కార్యక్రమం లో పాల్గొంటు ప్రజలకు అందుబాటులో ఉండి ఇప్పుడు వార్డ్ మెంబెర్ గా గెలిపించిన వెంటనే గ్రామం అభివృద్ధి కు సహకరించగలరు అని కోరారు...



## భద్రాద్రి దేవస్థానం 2026 నూతన ఆంగ్ల సంవత్సరకాలెండర్ ఆవిష్కరణ

- **దేవస్థానం ఈవో దామోదర్ రావు చేతుల మీదుగా ఆవిష్కరణ**
- **ఆలయంలో ప్రత్యేక పూజలు**

**భద్రాచలం, డిసెంబర్ 09, (డిడి9 వార్త )**

భద్రాద్రి పుణ్యక్షేత్రమైన శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం నూతన ఆంగ్ల సంవత్సర క్యాలెండర్2026ను మంగళవారం ఘనంగా ఆవిష్కరించారు. దేవస్థానం కార్యనిర్వహణాధికారి కే. దామోదర్ రావు గారు ఈ క్యాలెండర్ను ఆవిష్కరించారు. అంతకు ముందు, ఆలయంలో అర్చకస్వాములు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజల అనంతరం, ఈవో దామోదర్ రావు గారు 2026 సంవత్సరానికి సంబంధించిన క్యాలెండర్లను భక్తులు, ప్రజల కోసం లాంఛనంగా విడుదల చేశారు. శ్రీ రామచంద్రుని దివ్యమంగళ స్వరూపాలు, ఆలయ ఉత్సవాల విశేషాలతో రూపొందించిన ఈ క్యాలెండర్ భక్తులను ఎంతగానో ఆకట్టుకునేలా ఉంది. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు, సిబ్బంది, మరియు పలువురు భక్తులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ పోలింగ్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను సందర్శించిన డీసీపీ రామ్ రెడ్డి

- **ఫ్రీ అండ్ ఫెయిర్ ఎన్నికల కోసం పెద్దపల్లి జోన్ పోలీస్ పూర్తిగా సిద్ధం**

**పెద్దపల్లి బ్యూరో, డిసెంబర్ 09 (డిడి9 వార్త):**

మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ సామగ్రి పంపిణీ కోసం ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి ఈరోజు పరిశీలించారు. మంథని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కమాన్‌పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, రామగిరి మండల ప్రజా పరిషత్ కార్యాలయాలలో ఏర్పాటు చేసిన కేంద్రాలను గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్‌తో కలిసి పరిశీలించిన డీసీపీ, ఏర్పాటు చేసిన సౌకర్యాలను సమీక్షించారు. పోలింగ్ సిబ్బందికి అందజేయబడే బ్యాలట్ బాక్సులు, సీలు, స్టేషనరీ, సెక్యూరిటీ కవర్ వంటి సామగ్రిపై అధికారులు వివరాలు ఇవ్వగా, డీసీపీ పలు సూచనలు చేశారు. డిస్ట్రిబ్యూషన్ మరియు రిసీవింగ్ సమయంలో ఎలాంటి గందరగోళం లేకుండా పోలీస్‌రేవెన్యూ శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. పోలింగ్ మెటీరియల్ కేంద్రాలకు చేరడానికి సమయాన్ని కచ్చితంగా లెక్కచేసి ముందస్తుగా ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. సెంటర్ల వద్ద 24 గంటల నిఘా, పోలీస్ పికెట్, సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఉండాలని, అనుమతి లేని వ్యక్తులను లోపలికి అనుమతించవద్దని డీసీపీ స్పష్టం చేశారు. అగ్నిమాపక పరికరాలు, అత్యవసర ఏర్పాట్లు సిద్ధంగా ఉంచాలని సూచించారు. ప్రశాంతంగా, నిష్పాక్షికంగా గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించడానికి పోలీసులు పూర్తిగా సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ప్రజలు, అభ్యర్థులు, కార్యకర్తలు పోలీసులకు సహకరించాలన్నారు. డీసీపీ వెంట మంథని సీఐ బి. రాజు, గోదావరిఖని టూ టౌన్ ఇన్స్పెక్టర్ ప్రసాదరావు, మంథని ఎస్ఐ రమేష్, రామగిరి ఎస్ఐ శ్రీనివాస్, కమాన్‌పూర్ ఎస్ఐ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.





## శిశు గృహం పిల్లల సంక్షేమంపై దృష్టి పెట్టాలి: కలెక్టర్ జితేష్ పాటిల్

**భద్రాచలం, డిసెంబర్ 09 (డిడి9 వార్త):**

భద్రాచలంలోని శిశు గృహ అనాథ పిల్లల ఆశ్రమం నిర్వాహకులు.. ఇక్కడ పెరుగుతున్న అనాథ పిల్లలను, అంగవైకల్యం ఉన్న చెవిటి, మూగ పిల్లలను తమ సొంత బిడ్డల మాదిరిగా పెంచి పోషించే బాధ్యత తీసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ స్పష్టం చేశారు. మంగళవారం నాడు ఆయన భద్రాచలంలోని శిశు గృహ ఆశ్రమాన్ని సందర్శించి, పిల్లలకు అందుతున్న సౌకర్యాలు, ఏర్పాట్ల గురించి నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు.



ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అనాథ పిల్లలను పెంచడానికి అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పిస్తామని హామీ ఇచ్చారు. చిన్నారుల ఆరోగ్య స్థితిగతులు, వయసుకు తగ్గ బరువు ఉండేలా చూడాలని, ముఖ్యంగా పసిపాపలకు రక్తహీనత రాకుండా మంచి పౌష్టికాహారం (న్యూట్రిషన్ ఫుడ్) అందించాలని ఆదేశించారు. ఆశ్రమంలో పనిచేస్తున్న సిబ్బంది పిల్లలకు ప్రేమానురాగాలను పంచి, వారు "అనాథలం" అనే ఆలోచన వారి మనసులోకి రాకుండా చూసుకోవాలని సూచించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలో ఎక్కడైనా రోడ్లు, రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు లేదా నిర్మానుష్య ప్రదేశాలలో అనాథ శిశువులు కనిపిస్తే వెంటనే సంబంధిత అధికారులు వారిని శిశు గృహంలో చేర్పించాలని ఆదేశించారు.

అయితే, పిల్లలను ఆశ్రమంలో చేర్చినంత మాత్రాన బాధ్యత తీరిపోదని, వారికి ఇక్కడ అన్ని సౌకర్యాలు అందుతున్నదీ లేనిదీ సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని కలెక్టర్ జితేష్ పాటిల్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో శిశు గృహ ఏఎన్ఎం యశోద మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## సమగ్ర గ్రామ అభివృద్ధి లక్ష్యం అవినీతి రహిత పాలన అందిస్తా

- **ప్రజల సహకారంతో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా**
- **సర్పంచ్ అభ్యర్థిని కేదారి గీత**

**మహాదేవపురం డిసెంబర్ 9 ( డిడి 9 వార్త )**

మహాదేవపురం గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించి అవినీతి రహితమైన పాలనను అందిస్తూ జిల్లాలోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని బి ఆర్ఎస్ పార్టీ బలపరిచిన మహాదేవపురం గ్రామపంచాయతీ అభ్యర్థిని కేదారి గీత అన్నారు. ఎన్నికల కార్యాలయంలో మంగళవారం నాడు ఆమె విలేకరులతో నిర్వహించిన చిట్ చాట్ లో మాట్లాడారు. గ్రామ సమగ్ర అభివృద్ధి లక్ష్యం.. మహాదేవపురాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తానని, ప్రధానంగా గ్రామంలోని అంతర్గత రహదారులు అన్నింటిని ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి పరుస్తా అన్నారు. నిరంతర శానిటేషన్, వీధి దీపాల నిర్వహణ కోసం ప్రత్యేక చర్యలు చేపడతామన్నారు. గ్రామం నడి బొడ్డున అన్ని హంగులతో గ్రంథాలయ భవన నిర్మాణం, గ్రామ ప్రజలకు ప్రధాన సమస్యగా ఉన్న కోతులను సర్పంచ్ గా ఎన్నికైన 50 రోజులలో పరిష్కరించేందుకు చర్యలు చెప్పాడుతా అన్నారు. గ్రామం లోని ప్రతి ఒక్కరికి అవసరమైన రెండు గోదావరి రోడ్లను నిర్మింప చేస్తా అన్నారు. వ్యవసాయమే ప్రధాన ఆధారంగా ఉన్న గ్రామ రైతుల పక్షాన నిత్యం నిరంతరం పోరాడుతు పోరాడుతా అన్నారు, ఈ గ్రామ రైతులకు ప్రయోజనం చేకూర్చని చిన్న కాళేశ్వరం కాలువల నిర్మాణాలను రైతుల ప్రజల భాగస్వామ్యంతో అడ్డుకుంటా అన్నారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో సమగ్రంగా అభివృద్ధి పరిచి ఆదర్శ గ్రామం గా తీర్చిదిద్దుతా అన్నారు. అవినీతి రహిత పారదర్శక పాలన నా ధ్యేయం... బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మంథని నియోజక వర్గ మాజీ శాసనసభ్యులు పుట్ట మదన్న ఆశీర్వాదంతో మహాదేవపురం గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ పారదర్శకమైన అవినీతి రహిత పాలనను అందిస్తానని గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరిని భాగస్వాములను చేస్తానని అన్నారు. సర్పంచ్ అభ్యర్తినిగా మీ ఇంటి ఆడబిడ్డగా మీ ముందుకు వస్తున్న నాకు ఓటు వేసి ఆశీర్వదించాలని అన్నారు.









# ముక్కోటి ఏకాదశికి కనువిందు

- **గోదావరి తీరాన వైభవంగా తెప్పోత్సవం, రివర్ ఫెస్టివల్‌కు భారీ ఏర్పాట్లు**
- **భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ వెల్లడి.**
- **పర్యాటకులకు తాత్కాలిక విడిది గృహాలు, సాంస్కృతిక ప్రదర్శనలు, సోలార్ లైటింగ్ ఏర్పాటు.**
- **దుమ్ముగూడెం బొజ్జిగుప్ప గ్రామాన్ని సందర్శించాలని భక్తులకు విజ్ఞప్తి.**

భద్రాచలం డిసెంబర్ 09 డిడి9 వార్త ముక్కోటి ఏకాదశి మహోత్సవాన్ని పురస్కరించుకొని గోదావరి నదిలో జరిగే తెప్పోత్సవం సందర్భంగా వచ్చే భక్తులకు కనువిందు చేయడానికి ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు.

మంగళవారం నాడు గోదావరి కరకట్ట ప్రాంతంలో తేప్పోత్సవం జరిగే ప్రదేశాలు, రివర్ ఫెస్టివల్ కొరకు నిర్మాణం చేపట్టే తాత్కాలిక పర్యాటకుల విడిది గృహాలు మరియు వివిధ గిరిజన వంటకాలు, గిరిజన కళాఖండాలకు సంబంధించిన స్టాల్స్ మరియు పర్యాటకులు విహరించే బోట్ షికార్ సంబంధించిన పరిసరాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం ముక్కోటి ఏకాదశి సందర్భంగా పర్యాటకులకు అన్ని వసతి సౌకర్యాలతో తాత్కాలిక విడిది గృహాలు, వివిధ పాఠశాలల బాలబాలికలచే కల్చరల్ ప్రోగ్రామ్స్ అలాగే వివిధ కళాకృతులకు సంబంధించిన స్టాల్స్ భక్తులు మెచ్చేలా ఏర్పాటు చేశామని, ఈ సంవత్సరం కూడా ఇంకా పెద్ద ఎత్తున పర్యాటకులు వీడిది గృహాలలో ప్రశాంతంగా సేద తీరడానికి మరియు తేప్పల మీద విహరించడానికి బోట్ సౌకర్యం, బస చేసిన వారికి డైనింగ్ హాల్ ఏర్పాట్లు విడిది చేసే ప్రాంతమంతా విద్యుత్ కాంతులు వెదజల్లేలా సోలార్ విద్యుత్ ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, చుట్టూ ఉన్న గోదావరి అందాలను సెల్ఫీ ద్వారా ఫోటోలు తీసుకోవడానికి సెల్ఫీ పాయింట్ కూడా నిర్మాణం చేయడం జరుగుతుందని అన్నారు. అలాగే నిర్వహించే కల్చరల్ ప్రోగ్రామ్స్ గోదావరి పక్కన ఏర్పాటు చేసిన స్టేజి నుండి భద్రాచలం పట్టణం మొత్తం వినిపించేలా సౌండ్ సిస్టం ఏర్పాటు చేస్తామని,అలాగే ఎస్ హెచ్ జి గిరిజన మహిళలు తయారు చేసే ఆర్గానిక్ ప్రొడక్ట్స్, మిల్లెట్ బిస్కెట్లు, సబ్బులు, షాంపూలు, ఆర్గానిక్ నెయ్యి మరియు భక్తులకు అవసరమయ్యే తినుబండారాలకు సంబంధించిన స్టాల్స్ ఏర్పాట్లు చేస్తామని అన్నారు. అలాగే మరొక పర్యాటక గ్రామం దుమ్ముగూడెం మండలంలోని పాత తరం కట్టడాల బొజ్జిగుప్ప గ్రామం చాలా అందంగా ఉంటుందని, శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకునే భక్తులు తప్పని సరిగా ఇక్కడ ఏర్పాటుచేసిన విడిది గృహాలు, స్టాల్స్, బోటింగ్ షికారు, బొజ్జి గుప్ప గ్రామం తప్పకుండా సందర్శించి గిరిజనుల అతిథి మర్యాదలను స్వీకరించి సంతోషంగా వారి గమ్యస్థానాలకు వెళ్లాలని ఆయన అన్నారు. ఈ ఏర్పాట్లు అన్ని పది రోజులలో పూర్తయ్యేలా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో భద్రాచలం సబ్ కలెక్టర్ మ్రినాలి శ్రేష్ఠ, దేవస్థానం ఈవో దామోదర్ రావు, తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు, విద్యుత్ శాఖ డీఈ జీవన్, ఇరిగేషన్ ఏఈ వెంకటేశ్వరరావు, గ్రామ పంచాయతీ ఈవో శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





# ఎన్నికల బందోబస్తు విధులలో అలసత్వం వద్దు.... అప్రమత్తంగా, క్రమశిక్షణతో వ్యవహరించాలి గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్

**మంథని డిసెంబర్, 09 (డిడి 9 వార్త);**

ఈనెల 11 న పెద్దపల్లి జోన్ గోదావరిఖని సబ్ డివిజన్ మంథని, ముత్తరం, రామగిరి, కమాన్ పూర్ మండలలో జరగనున్న మొదటి దశ ఎన్నికల సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబీర్ కిషోర్ జూ పెద్దపల్లి డిసిపి బి రామ్ రెడ్డి ఆదేశాల మేరకు రామగిరి మండలంలోని ఓ ప్రైవేట్ పంక్షన్ హాల్ లో ఎన్నికల విధులలో పాల్గొనబోయే అధికారులు పోలీస్ సిబ్బంది, హోం గార్డ్స్ సిబ్బందికి గోదావరిఖని ఏసిపి ఏం రమేష్ సమావేశం నిర్వహించి సలహాలు,సూచనలు ఆదేశాలు ఇవ్వడం జరిగింది ఎన్నికల సందర్భంగా శాంతిభద్రతలను కాపాడడంలో పోలీస్ సిబ్బంది పాత్ర అత్యంత కీలకమని ఏసీపీ అన్నారు. బందోబస్తు విధులలో పాల్గొనే ప్రతి ఒక్కరూ ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా, పూర్తి అంకితభావం, క్రమశిక్షణతో తమ బాధ్యతలను నిర్వహించాలని ఏసీపీ స్పష్టం చేశారు. సిబ్బంది విధి నిర్వహణలో చేయవలసిన పనులు చేయకూడని పనుల గురించి వివరించారు, ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది ఎన్నికల కోడ్ (ఎంసీసీ) నియమాలను ఖచ్చితంగా పాటిస్తూ, ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యేవరకు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. విధుల నిర్వహణలో సిబ్బందికి ఏవైనా ఇబ్బందులు లేదా ఆకస్మిక సమస్యలు ఎదురైతే, వాటిని వెంటనే ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని, వ్యక్తిగతంగా ఎలాంటి నిర్ణయాలు తీసుకోవద్దని సూచించారు. ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేందుకు సిబ్బంది సమన్వయంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల భద్రత అనేది ఒక సమష్టి బాధ్యత అని, దీనిని విజయవంతం చేయడంలో సిబ్బంది పూర్తి సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఎన్నికల విధులలో ఎవరైనా నిర్లక్ష్యం వహించినా, నిబంధనలను ఉల్లంఘించినా లేదా క్రమశిక్షణారాహిత్యాన్ని ప్రదర్శించినా దానిని అత్యంత తీవ్రమైన చర్యగా పరిగణించడం జరుగుతుందని, కఠినమైన శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని ఈ సందర్భంగా ఏసీపీ స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, మంతిని సిఐడి రాజు గోదావరిఖని టూ టౌన్ ఇన్స్పెక్టర్ ప్రసాదరావు గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్లు ఇంద్రసేనారెడ్డి రవీందర్, మైలా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పురుషోత్తం, పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, నార్కోటిక్ ఇన్స్పెక్టర్ రాజకుమార్, రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వరరావు, ఎస్ ఐ లు పాల్గొన్నారు.



# నేషనల్ బాక్సింగ్ లో కృష్ణవేణి వికాస్ కాలేజీ విద్యార్థి కి సిల్వర్ మెడల్

- **57–60 కేజీల విభాగంలో అద్భుత ప్రతిభ**

**పెద్దపల్లి బ్యూరో, డిసెంబర్ 09 (డిడి9 వార్త):**

బాక్సింగ్ డెవలప్మెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (బి.డి.ఎఫ్.ఐ) ఆధ్వర్యంలో నవంబర్ 21 నుంచి 24 వరకు నిర్వహించిన నేషనల్ బాక్సింగ్ చాంపియన్‌షిప్‌లో కృష్ణవేణి వికాస్ జూనియర్ కాలేజీ ఎంపీసీ ఫస్ట్ ఇయర్ విద్యార్థి ఎస్. భగత్ ప్రతిభాపాటవం ప్రదర్శించి సిల్వర్ మెడల్ సాధించాడు. 57-60 కేజీల విభాగంలో బలమైన పోటీని ఎదుర్కొంటూ మెరిసిన భగత్ ప్రదర్శనకు టోర్నమెంట్‌లో మంచి ప్రశంసలు లభించాయి.

భగత్ విజయంపై కాలేజ్ కారెస్పాండెంట్ డా. రవి కుమార్ నాగండ్ల, డైరెక్టర్ జమున ఆనందం వ్యక్తం చేశారు. అలాగే కాలేజీ ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు భగత్‌ను అభినందించారు.

# భద్రాచలం స్పెషల్ సబ్ జైలులో ఖైదీలకు ఉపాధి శిక్షణ: కలెక్టర్ జితేష్ వి పాటిల్

**భద్రాచలం, డిసెంబర్ 9 (డిడి9 వార్త)**

క్షుద్ర ఆవేశంలో నేరాలకు పాల్పడి శిక్ష అనుభవిస్తున్న ఖైదీలు శిక్షా కాలం తర్వాత సత్ప్రవర్తనతో జీవనోపాధి పొందడానికి వీలుగా ఉపాధి శిక్షణలు కల్పించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ జైలు అధికారులకు సూచించారు.

మంగళవారం నాడు భద్రాచలం పట్టణంలోని స్పెషల్ సబ్ జైలును కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఖైదీలు తయారు చేస్తున్న హెర్బల్ అగరబత్తి మేకింగ్ యూనిట్‌ను మరియు లీగల్ ఎయిడ్ క్లినిక్‌ను పరిశీలించారు. అలాగే, మెనూ ప్రకారం ఖైదీలకు అందిస్తున్న ఆహార పదార్థాలను కూడా తనిఖీ చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ఖైదీలు తయారు చేస్తున్న అగరబత్తీలు చాలా నాణ్యంగా ఉన్నాయని, వాటిని స్థానిక మార్కెట్ల ద్వారా విక్రయించాలని సూచించారు. అదనంగా, ఖైదీల ఆర్థిక ఉపాధి కోసం పేపర్ కప్పులు, పేపర్ బాక్సుల యూనిట్‌ను ఏర్పాటు చేసుకోవాలని జైలు అధికారులను ఆదేశించారు. ఖాళీగా ఉన్న ప్రదేశంలో తక్కువ ఖర్చుతో కౌజు పిట్టల పెంపకం కూడా ఏర్పాటు చేయాలని జైలర్‌కు సూచించారు. కాగా, ఖైదీల ఉపాధి అవకాశాలను పెంచడానికి అగరబత్తి మేకింగ్ యూనిట్‌కు అవసరమైన రోలింగ్ మెషీన్‌ను, అలాగే కాంపిటీషన్ పరీక్షలకు హాజరయ్యే ఖైదీల కోసం లైబ్రరీలో విజ్ఞానాన్ని పెంపొందించే పుస్తకాలను అందిస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు. జైలర్ ఉపేందర్ కలెక్టర్‌కు మాట్లాడుతూ, ఖైదీలలో మార్పు తీసుకురావడానికి అన్ని విధాలా ప్రయత్నం చేస్తున్నామని, వారికి ఇష్టమైన పనులు చేసే అవకాశాన్ని కల్పిస్తున్నామని, నిత్యం వినోద కార్యక్రమాలు, కల్చరల్ ప్రోగ్రామ్స్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. సత్ప్రవర్తన కలిగిన ఖైదీలకు బయట పెట్రోల్ పంపులలో పనిచేసే అవకాశం కూడా కల్పిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు మరియు సబ్ జైలు సిబ్బంది పాల్గొన్నారు.



# భద్రాచలం లో ఎర్రజెండా జోరు

- భారీ విజయం దిశగా దూసుకుపోతున్న సిపిఐఎం అభ్యర్థులు.
- సిట్టింగ్ స్థానాలతో పాటు 20వ వార్డులో పాగా వెయ్యనున్న సిపిఎం
- సర్పంచ్ అభ్యర్థికి విస్తృత ప్రచారాన్ని నిర్వహిస్తున్న ఎర్రదళం
- ప్రభాత బేరితో ఓటర్లను మేల్కొల్పిన సిపిఎం



**భద్రాచలం డిసెంబర్ 09 ( డిడి9 వార్త )**

రేపు జరిగే భద్రాచలం గ్రామ పంచాయతీ ఎన్నికలలో టిఆర్ఎస్ జిడిపి మద్దతుతో భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు అభ్యర్థులు భారీ విజయం దిశగా దూసుకుపోతున్నారు. నామినేషన్ల ప్రక్రియ మొదలైన నాటి నుండి వినూత్న పద్ధతిలో సైనికుల పనిచేస్తున్న ఆ పార్టీ కార్యకర్తలు గడపగడపకు వెళ్లి సిపిఎం ఈ ప్రాంత అభివృద్ధి కోసం చేసిన పోరాటాలను వివరిస్తూ రెండేళ్ల కాంగ్రెస్ పాలన వైఫల్యాలను ఎంత గడుపు టిఆర్ఎస్ సీపీఎం కూటమి యొక్క ఆవశ్యకతను తెలియజేస్తూ ఓటర్లను ప్రభావితం చేస్తున్నారు.

**రాజకీయాలకతీతంగా నాలుగో వార్డులో ప్రచారం**

సిపిఎం సిట్టింగ్ స్థానమైన నాలుగవ వార్డులో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు కి అత్యధిక ఓట్ల మెజార్టీని తీసుకురావడం లక్ష్యంగా మహిళలు వ్యాపారస్తులు మధ్యతరగతి ఓటర్లు రాజకీయాలకు అతీతంగా గ్యాస్ పొయ్యి గుర్తుపై ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థిస్తూ గడపగడపకు వెళ్తున్నారు. ఇప్పటికే నాలుగో వార్డ్ ఏకపక్షమైనప్పటికీ మెజార్టీ భారీ స్థాయిలో ఉండాలని లక్ష్యంతో అక్కడి కూటమి కార్యకర్తలు ఐక్యంగా ముందుకెళ్తున్నారు.

**8 వ వార్డులో సున్నం గంగ విస్తృత ప్రచారం**

2013లో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో 200 ఓట్ల పై చీలుకు మెజార్టీతో గెలుపొందిన సున్నం గంగా మరోసారి పోటీలో నిలిచిన విషయం తెలిసిందే. జనరల్ మహిళా స్థానానికి రిజర్వుడు అయినప్పటికీ ఆదివాసి అభ్యర్థిని ఆ పార్టీలో దింపగా కరోనా సమయంలో సున్నం గంగా చేసిన సేవలను మృతి చెందిన పార్థివ దేహాలను సైతం దహనం చేసిన చరిత్ర కలిగిన సున్నం గంగ ప్రచారంలో దూసుకుపోతున్నారు. తాను వార్డు నెంబర్ గా ఆ ప్రాంతంలో చేసిన అభివృద్ధిని వివరిస్తూనే మరోసారి అవకాశం ఇస్తే చేసే అభివృద్ధిని సైతం వివరిస్తూ ప్రతి ఓటర్ ని కలిసి ప్రభావితం చేస్తున్నారు. ఎనిమిదో వార్డులో ప్రజాస్పందన చూస్తుంటే మరోసారి 300 పైచిలుకు ఓట్లతో సున్నం గంగ గెలుపు ఖాయమని రాజకీయ విశేషకులే స్పష్టం చేస్తున్నారు.

**ప్రభాతభేరితో ఓటర్లను మేల్కొలిపిన 14వ వార్డు కార్యకర్తలు**

14వ వార్డులో మరోసారి ఎర్రజెండాను ఎగరేసేందుకు ఆ పార్టీ కార్యకర్తలు విరామము లేకుండా శ్రమిస్తున్నారు. మంగళవారం సుమారు 100 మంది మహిళలు ప్రభాతభేరితో 14 వ వార్డు అభ్యర్థి ఎర్రంశెట్టి వెంకట్రామారావు ఎన్నికల గుర్తు కుండ పై సర్పంచ్ అభ్యర్థి మానే రామకృష్ణ ఎన్నికల గుర్తు లేడి పర్సు పై ఓటు వేసి అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని నినాదాలు చేస్తూ ఓటర్లను మేలుకొలిపారు. పట్టణంలోనే ఎక్కడ లేని విధంగా ఎలాగైనా సిపిఎం పార్టీ అభ్యర్థిని ఓడించాలని ఒక కాంగ్రెస్ పార్టీ నుండే నలుగురు అభ్యర్థులను ఎమ్మెల్యే వర్గం వీరయ్య వర్గం విడివిడిగా పోటీలో నిలిపి డబ్బులను విచ్చలవిడిగా ఖర్చు పెడుతున్నప్పటికీ స్థానికంగా సిపిఎం చేసిన పోరాటాలు వెంకట్రామారావు కున్న పోరాట చరిత్రను ఆ ప్రాంత ప్రజలు గుర్తు చేసుకుంటూ మరోసారి ఎర్రజెండాకే పట్టం కట్టేందుకు సిద్ధమయ్యారు. ప్రత్యేకించి వరదల సమయంలో ఆ ప్రాంత ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటున్న సిపిఎం ను ఎట్టి పరిస్థితుల లో భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని కార్యకర్తలతో పాటు ఓటర్లు కూడా స్వచ్ఛందంగా వెంకట రామారావు గెలుపు కోసం ఇంటింటి ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్ పాలనలో కొత్త కాలనీ పై చూపిస్తున్న వివక్షతను వివరిస్తూ ఆ ప్రాంత అమరవీరులైన తోటకూర సైదయ్య పోడుతూరి పెదరాజు తదితర నాయకుల చరిత్రలను ఈ తరం ఓటర్లకు తెలియజేస్తూ భారీ విజయం దిశగా ఎర్రం శెట్టి వెంకట రామారావు దూసుకుపోతున్నారని చెప్పాలి.

**13వ వార్డులో విజయం ఏకపక్షమే..**

13వ వార్డులో టిఆర్ఎస్ జిడిపి బలపరుస్తున్న సిపిఐఎం అభ్యర్థి గుంజ శ్రీనివాస్ రావు విజయం ఏకపక్షమేనని చెప్పాలి. ఆ పార్టీకి బలమైన కార్యకర్తలు ఉండటంతో పాటు ప్రజా పునాది కలిగి ఉండటం టిఆర్ఎస్ పార్టీకి సైతం స్థిరమైన ఓటు బ్యాంకు కలిగి ఉంటం కుంజా శ్రీనివాస్ కి కలిసివచ్చే అంశాలని చెప్పాలి. ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్ష బాధ్యతలో ఉన్న కుంజా శ్రీనివాసరావు ఆ ప్రాంత ప్రజల కోసం అనేక రకాల పోరాట నిర్మించి పాలకేంద్ర నిర్వాసితులకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కూడా ఇప్పిచ్చిన విషయం తెలిసిందే. తనకు ప్రతిగా నిలిచిన కాంగ్రెస్ అభ్యర్థికి అనేక అవ లక్షణాలతో పాటు సరైన కార్యకర్తల బలం లేకపోవడం స్థానిక ఎమ్మెల్యే పై ఆ ప్రాంతంలో తీవ్ర వ్యతిరేక ఉండటం కుంజా శ్రీనివాస్ కి భారీ మెజార్టీ కట్టబెడుతుందని తెలుస్తుంది.

**20 వ వార్డులో పాగా ఏసేందుకు సిద్ధమైన సిపిఎం**

టిఆర్ఎస్ జిడిపి మద్దతుతో సిట్టింగ్ స్థానాలలో భారీ విజయం కైవాసం చేసుకోవడంతో పాటు ఈసారి 20వ వార్డులు సైతం కైవసం చేసుకునేందుకు సిద్ధమైంది. 20వ వార్డైన రాజుపేట కాలనీ ఏర్పాటులో సిపిఎం పార్టీ చేసిన పోరాటాలను నేటితరం ఓట్లకు గుర్తు చేయడంతో పాటు కుంజ బుజ్జి సున్నం రాజయ్యలు ఆ ప్రాంత అభివృద్ధికి చేసిన కృషిని తెలియజేస్తూ ఇంటింటి ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. 20వ వార్డు బరిలో నిలిచిన ఇరుప అనసూయ స్వతగా విశ్రాంత ఉపాధ్యాయురాలు కావడం యూటీఎఫ్ లో ఉపాధ్యాయ సమస్యలపై అనేక రకాల పోరాటాలు నిర్వహించిన అనుభవంతో పాటు శ్రీ శక్తి పేరుతో అనేక స్వచ్ఛంద సేవా కార్యక్రమాలను సైతం నిర్వహించారు. పట్టణంలోనే అతిపెద్ద వార్డుగా నిలిచిన 20 వార్డులో ఈసారి సిపిఎం జెండా ఎగరడం ఖాయమని ఆ పార్టీ కార్యకర్తలతో పాటు ఇతర రాజకీయ పార్టీలు కూడా స్పష్టం చేస్తున్నాయి.

**సర్పంచ్ అభ్యర్థికి విస్తృత ప్రచార నిర్వహిస్తున్న ఎర్రదలం**

సిపిఎం పోటీ చేసే ఐదు స్థానాలలో సర్పంచ్ అభ్యర్థికి సైతం భారీ మెజార్టీ తీసుకురావాలన్న లక్ష్యంతో ఎర్రదలం కూటమి ఐక్యతను చాటుతూ విస్తృత ప్రచారాన్ని నిర్వహిస్తుంది. ప్రభాత బేరీలు ఇంటింటి ప్రచారాలు మా ర్యాలీలతో పాటు గ్రూప్ మీటింగ్లు జనరల్ బాడీ సమావేశాలు గెట్ టుగెదర్లు నిర్వహించి సర్పంచ్ అభ్యర్థి మానే రామకృష్ణ గెలుపు కోసం నిరంతరాయంగా కృషి చేస్తున్నారు. కాంగ్రెస్ బిజెపి ఈ ప్రాంతానికి చేసిన మోసాన్ని ఆ పార్టీ నాయకులు ఎండగడుతుంటే కూటమి గెలిస్తే జరిగే ప్రయోజనాలను కార్యకర్తలు వివరిస్తూ విస్తృత ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. రేపు జరిగే గ్రామపంచాయతీ ఎన్నికలలో సిపిఎం 5 వార్డులతో పాటు సర్పంచ్ స్థానాన్ని సైతం గెలిపించే బాధ్యతను తమ భుజాన వేసుకొని అన్నీ తామై కూటమిని ముందుకు నడిపించటం రాజకీయ విశ్లేషకులు సైతం ఆకర్షిస్తుందని చెప్పాలి.

# ఓటర్ చేతిలో లీడర్

- ఎన్నికలు సర్పంచ్ కి పోటీ ఉపసర్పంచ్ కి
- ద్వంద వైఖరితో నియమాలను తుంగలో తొక్కిన వైనం
- ఎవరే పార్టీ వారో పోల్చుకోలేని అయోమయంలో జనం

**చర్ల, డిసెంబర్ 9 (డిడి 9 వార్త)**

స్థానిక సంస్థల ఎన్నికల సమరంలో విజయం కోసం హోరాహోరీగా ప్రచారంలో పాల్గొని పరుగులు తీసిన అభ్యర్థులకు ప్రచార పర్వం మంగళవారం సాయంత్రంతో ముగిసింది. ఇక మిగిలింది ఓటరు వంతు, స్థానిక సంస్థల ఎన్నికల్లో నెలకొన్న గందరగోళం, వర్గాలుగా చీలిపోయిన పార్టీలు, నాయకుల మధ్య విభేదాలు, వారి ద్వంద వైఖరి ఇవన్నీ ఓటర్లను అయోమయ స్థితిలోకి నెట్టేవిగా పరిణమించాయి. ఈ విపత్కర పరిస్థితుల్లో ఒక పార్టీకో ఒక వ్యక్తితో కాకుండా వారి వ్యక్తిత్వానికి, సమర్థతకు పట్టం కట్టాలనే యోచనలో ప్రజలున్నారని సమాచారం. ఈ నేపథ్యంలో స్థానిక ఎన్నికల్లో అభ్యర్థుల వైఖరిని క్షుణ్ణంగా పరిశీలించిన మీదట ఒక అవగాహన కొచ్చిన ఓటర్ ఎవరిని దించాలి ఎవరిని గెలిపించాలి అనే నిర్ణయానికి వచ్చే ఉంటారనే విషయం తేటతెల్లమవుతుంది. పార్టీ ఏదైనా వ్యక్తి ఎవరైనా వారు గతంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, పదవులు తద్వారా పొందిన ప్రజాదరణను దృష్టిలో ఉంచుకొని మంచి నాయకున్ని ఎన్నుకునే యోచనలో ఉన్నట్టు చెబుతున్నారు. ఓటు హక్కు అనేది కృష్ణుని చేతిలోని సుదర్శన చక్రం లాంటిదని, అర్జునుని చేతిలో పాశుపతాస్త్రం లాంటిదని, ఓటు అనేది ఓటర్ చేతిలో వున్న వజ్రాయుధమని దానిని నిఖార్సైన నాయకుని ఎన్నుకోవడంలో, వ్యక్తిగత వికాసం ఉన్న వ్యక్తిని ఎంచుకోవడంలో వినియోగించాలని చర్చించుకుంటున్నారు. పార్టీ నియమాలను తుంగలోతొక్కి, ఆదేశాలను బేఖాతరు చేసేవారిని, ద్వంద వైఖరి కలిగిన వారిని నమ్మి ఓటేస్తే నట్టేట్లో ముంచుతారని ఎద్దేవా చేస్తున్నారు. ఇలాంటి కుటిల రాజకీయాలు చేసి ఓటర్ల ను అయోమయానికి గురిచేసి వారి మధ్య విభేదాలను సృష్టించే వారిని ఉపేక్షించకూడదని ఆరోపిస్తున్నారు. పార్టీలు మారుతూ పబ్బం గడుపుకొనే నాయకులను ఏ ఎండకు ఆ గొడుగు పట్టే వాళ్ళని పసిగట్టి వారికి తగిన గుణ పాఠం చెప్పాలని ప్రజలు చర్చించుకుంటున్నారు. పార్టీల నాయకులు కొన్ని వర్గాలుగా చీలిపోయి ఒక పార్టీ అభ్యర్థికి కాక ప్రత్యర్థి పార్టీ అభ్యర్థికి మద్దతు తెలపడం ఆందోళన కలిగించే విషయమని దుయ్యబట్టారు. ఇలాంటి నాయకులు అధికారంలోకి వస్తే పేద ప్రజలను దోచుకొని వారిని బానిసలుగా మార్చుకోవడం తప్ప చేసేదేమీ లేదని అసహనం వ్యక్తం చేశారు. వీరికి ప్రజల మీద ప్రేమ కాదు, అభివృద్ధి మీద ధ్యాస కాదు, అధికారం మీద ఆశ మాత్రమే అని విమర్శించారు. పదవి దక్కించుకున్న తక్షణమే ఏజెన్సీ ప్రాంతాన్ని వారి స్వలాభం కోసం, ధన దాహం తీర్చుకోవడం కోసం వినియోగించుకుంటారనండంలో ఎలాంటి అతిశయోక్తి లేదని అన్నారు. ఈ మేరకు ఓటర్లు ఓటుకు ఉన్న ప్రాముఖ్యతను తెలుసుకొని ఏ విధమైన ప్రలోభాలకు లొంగకుండా, ఎవరి మాటలకు ప్రభావితం కాకుండా, ఏ విధమైన ఒత్తిళ్లకు లోనుకాకుండా





స్వయంగా ఆలోచించి ఓటు వేయాలని ఎన్నికల సంఘం వారు చెబుతున్నారు. ఈ తరుణంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు నిజాయితీగా, నిర్మొహమాటంగా, నిష్పక్షపాతంగా వ్యవహరించి తమ ఓటును వినియోగించాలని ఆశిద్దాం....

# హామీలు నెరవేర్చడంలో విఫలమైన అధికార పార్టీ

- రేగా నాయకత్వంలోని అభివృద్ధిని గమనించండి
- కరకగూడెం మండల అధ్యక్షులు రావుల సోమయ్య



**కరకగూడెం డిసెంబర్ 10 డిడి 9 వార్త:** ఈరోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం మోతె గ్రామంలో సిపిఎం పార్టీ బలపరిచిన BRS పార్టీ అభ్యర్థి రేగా స్వేత గారి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నBRS పార్టీ మండల అధ్యక్షులు రావుల సోమయ్య గారు మాట్లాడుతూ మండలంలోని 16 పంచాయతీలలో BRS పార్టీ అభ్యర్థులను గెలిపించాలని అన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు అని చెప్పి ప్రజలను మోసం చేసిందని ఇప్పుడు ఎన్నికలు వచ్చేసరికి అభివృద్ధి గుర్తుకు వచ్చిందని అన్నారు. గతంలో BRS పార్టీ మాజీ శాసనసభ్యులు మరియు కొత్తగూడెం జిల్లా పార్టీ అధ్యక్షులు గ్రామాలలో చేసిన అభివృద్ధి తప్ప ఈ రెండు సంవత్సరాల పాలనలో ప్రజలకు చేసింది ఏమీ లేదని కనీసం శాంక్షన్ అయినటువంటి రోడ్లు గాని బ్రిడ్జిలు గాని తట్టెడు మట్టి పోసిన పాపాన పోలేదు అన్నారు. ప్రజల ఆరోగ్యాలను దృష్టిలో ఉంచుకొని పనిచేయాల్సింది పోయి ప్రజలకు కనీస సౌకర్యాలను సమకూర్చడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఏవైతే 6 గ్యారంటీలు పేరుతో ప్రజలకు మోసపూరితమైన హామీలు ఇచ్చి ఏ ఒక్కటి సరిగా అమలుపరచకుండా కాలయాపన చేస్తుందన్నారు. మండల ప్రజలంతా BRS పార్టీ వైపే ఉన్నారని కచ్చితంగా డిసెంబర్ 11న జరిగే గ్రామపంచాయతీ ఎన్నికలలోBRS పార్టీ సర్పంచ్ అభ్యర్థులను మరియు వార్డు సభ్యులను వారికి కేటాయించిన గుర్తులపై ఓటు వేసి గెలిపించాలన్నారు. తద్వారా కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని కోరారు కార్యక్రమంలో మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# హ్యాట్రిక్ దిశగా చందు నాయక్ ఆదర్శ గ్రామమే నా లక్ష్యం

- మరల సేవ చేసే అవకాశం కల్పించండి -- మాజీ సర్పంచ్ ధరావత్ చందు నాయక్ విజ్ఞప్తి



**బూర్గంపాడు, డిసెంబర్ 9 (డిడి9 వార్త)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక మేజర్ పంచాయతీ ఎన్నికల రాజకీయం ఆసక్తికరంగా మారింది. గతంలో రెండుసార్లు భారీ మెజారిటీతో విజయం సాధించిన మాజీ సర్పంచ్ ధరావత్ చందు నాయక్, ముచ్చటగా మూడోసారి ఎన్నికల బరిలో నిలిచారు. తాను చేసిన అభివృద్ధి, ప్రజల ఆశీస్సులే తన బలమని నమ్ముతూ, ఈసారి కూడా ఆయన స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తుండటం గమనార్హం.

**తండ్రి బాటలో తనయుడి మార్క్**

సుమారు 20 ఏళ్లపాటు సారపాక సర్పంచ్‌గా ఏకధాటిగా పనిచేసి, ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్న తన తండ్రి ధరావత్ రాజు వారసత్వాన్ని చందు నాయక్ కొనసాగిస్తున్నారు. చందు నాయక్ 200611, 201318 మధ్య రెండు పర్యాయాలు సర్పంచ్‌గా పనిచేసి తన పరిపాలనా దక్షతను చాటుకున్నారు. ఇప్పుడు అదే నమ్మకంతో మూడోసారి ప్రజాక్షేత్రంలోకి అడుగుపెట్టారు.

**మౌలిక వసతుల కల్పన చందు నాయక్ తోనే సాధ్యం**

చందు నాయక్ పాలనలో సారపాక రూపురేఖలు మారాయని స్థానికులు చెబుతున్నారు. ముఖ్యంగా, ఐటీసీ కంపెనీ పన్నుల వసూలులో ఆయన చూపిన చొరవ సంచలనం సృష్టించింది. గతంలో కేవలం రూ. 18 లక్షలుగా ఉన్న పన్నును, అధికారులతో పోరాడి మరీ ఏటా రూ. 1 కోటి 56 లక్షలకు పెంచడం ఆయన దక్షతకు నిదర్శనం. అంతేకాకుండా ఇంటింటికీ మంచినీరు, గ్రామ ఫంక్షన్ హాల్ నిర్మాణం, సెంట్రల్ లైటింగ్ సిస్టం, పటిష్టమైన డ్రైనేజీ వ్యవస్థలను ఏర్పాటు చేసి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించారు.

**సారపాక భవిష్యత్తు కోసం 'అష్ట సూత్ర' పథకం:**

రాబోయే ఎన్నికల కోసం చందు నాయక్ 8 అంశాలతో కూడిన అభివృద్ధి అజెండాను విడుదల చేశారు. గెలిచిన వెంటనే చేపట్టబోయే ప్రధాన పనులు తెలియజేశారు.

**మౌలిక వసతులు:** పెండింగ్‌లో ఉన్న సీసీ రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ ఆధునీకరణ, నూతన వీధిదీపాల ఏర్పాటు.

**తాగునీటి సరఫరా:** పాత బోర్ల మరమ్మతులు, కొత్త బోర్ల ఏర్పాటు, వాటర్ ట్యాంకుల నెలవారీ శుభ్రత.

**ఉపాధి కల్పన:** స్థానిక నిరుద్యోగ యువతకు వారి విద్యార్హతల ఆధారంగా ఐటీసీలో ఉద్యోగ అవకాశాల కోసం కృషి.

**గృహ నిర్మాణం:** పేద, మధ్య తరగతి ప్రజలకు హౌసింగ్ సమస్యల పరిష్కారం.

**సామాజిక భరోసా**: వృద్ధులు, వికలాంగులకు ప్రత్యేక సహాయ సహకారాలు అందించడం.

**పారిశుద్ధ్యం:** వారానికి ఒకసారి స్పెషల్ డ్రైవ్ ద్వారా గ్రామ శుభ్రత, చెత్త సేకరణ.

**ఆరోగ్యం:** క్రమం తప్పకుండా ఫాగింగ్, దోమల నియంత్రణ, ఉచిత ఆరోగ్య శిబిరాలు.

**విద్య & మహిళా సంక్షేమం:** పాఠశాలల అభివృద్ధి, మహిళలకు స్వయం ఉపాధి దిశగా ప్రోత్సాహం.

**మరల సేవ చేసే అవకాశం కల్పించండి - ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేస్తా**

ఈ సందర్భంగా చందు నాయక్ మాట్లాడుతూ, "మా నాన్న గారి సేవా స్ఫూర్తి నన్ను నడిపిస్తోంది. పదవిలో ఉన్నా లేకున్నా ప్రజల మధ్యే ఉన్నాను. సారపాకను జిల్లాలోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే నా లక్ష్యం. ప్రజలు నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయను. ఈసారి కూడా సారపాక ప్రజలు ఆశీర్వదించి, మరల సేవ చేసే అవకాశం కల్పించాలని" విజ్ఞప్తి చేశారు.




# మంత్రాల నెపంతో వ్యక్తి హత్య

- నలుగురు అరెస్టు

**పలిమెల డిసెంబర్ 9 ( డిడి 9 వార్త )** భూపాలపల్లి జిల్లా పలిమెల మండలం పంకెన గ్రామంలో మంత్రాల నెపంతో వ్యక్తిని హత్య చేసిన కేసులో పోలీసులు మంగళవారం నాడు నలుగురిని అరెస్టు చేసి కోర్టుకు కు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, తమ తల్లికి మంత్రాలు చేస్తూ ఆమె తరచూ అనారోగ్యపాలు కావడానికి కారణమౌతున్నాడని పంకెన గ్రామానికి చెందిన చిలుముల రాజయ్య,చిలుముల సంతోష్‌లు తమ బంధువులైన పాగే శ్రీనివాస్ పాగే రామయ్యలు కలిసి సోదరి బక్కయ్య పై విచాక్షణరహితంగా దాడిచేయడంతో తీవ్ర గాయల పాలైన అతను చికిత్స పొందుతూ మృతిచెందాడు. కేసునమోదు చేసిన పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. దర్యాప్తులో భాగంగా నిందితులందరినీ అదుపులోకి తీసుకుని ప్రశ్నించగా హత్య చేసినట్టు అంగీకరించారని పోలీసులు వెల్లడించారు. నిందితులను భూపాలపల్లి కోర్టులో హాజరు పరచగా వారిని రిమాండ్ చేస్తూ కరీంనగర్ జైలుకు తరలించారని మహాదేవపురం సిఐ వెంకటేశ్వర్లు తెలిపారు. ఆయన వెంట పలిమెల ఎస్సై రమేష్ సిబ్బంది ఉన్నారు




# మాధవరం కృష్ణరావు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడు

**- డా. నలమాస శ్రీకాంత్ గౌడ్**

**హైదరాబాద్,డిసెంబర్ 9,(డిడి9 వార్త):** ఇటీవల కూకట్ పల్లి ఎంఎల్ఏ మాధవరం కృష్ణ రావు జాగృతి అధ్యక్షురాలు కలవకుంట్ల కవిత పై చేసిన వ్యాఖ్యలను జాగృతి పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి నలమాస శ్రీకాంత్ గౌడ్ తీవ్రంగా ఖండించారు మంగళవారం జాగృతి కార్యాలయం లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాధవరం కృష్ణ రావు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడు, పిచ్చి పిచ్చి మాటలు కవిత అక్క పైన మాట్లాడితే నిన్ను వదిలిపెట్టాం అని మండిపడ్డారు అంతేకాదు కూకట్పల్లి నియోజకవర్గం లో ప్రజా దర్బార్ నిర్వహించి కబ్జాలా బాగోతాలు జనం ముందు పెడతాం జాగ్రత్త అని హెచ్చరించారు

# కాంగ్రెస్ యువ సర్పంచ్ అభ్యర్థి కిషోర్‌కు ప్రజల నీరాజనం

- సారపాక సర్పంచ్ ఎన్నికల్లో హోరాహోరీ పోరు
- "ఒక్క అవకాశం ఇవ్వండి, అభివృద్ధి చేసి చూపిస్తా" – కిషోర్ శివరామ్ నాయక్
- కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి కి పూర్తి మద్దతు ప్రకటించిన మిత్రపక్షాల కూటమి

**బూర్గంపాడు, డిసెంబర్ 09 (డిడి9 వార్త)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక గ్రామంలో పంచాయతీ ఎన్నికలు శాసనసభ ఎన్నికలను తలపించేలా హోరాహోరీ ప్రచారానికి తెర లేపాయి. స్థానిక ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాయం వెంకటేశ్వర్లు దీవెనలు, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికార బలం తో బరిలోకి దిగిన కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి, యువకుడు గూగులోత్ కిషోర్ శివరామ్ నాయక్కి ప్రజలు ఘన స్వాగతం పలుకుతున్నారు. ఈ ఎన్నికల్లో టీడీపీ, సీపీఐ, సీపీఎం, బీఆర్ఎస్, టీఎన్జీయూని, ఏఎన్టీయూసీ వంటి మిత్రపక్షాల కూటమి ఆయనకు సంపూర్ణ మద్దతు ప్రకటించింది.

**"పదేళ్లు గ్రామాన్ని గాలికొదిలేసిన మాజీ సర్పంచ్!"**

ఈ సందర్భంగా సారపాక గ్రామ ప్రజలను ఉద్దేశించి కిషోర్ శివరామ్ నాయక్ మాట్లాడుతూ, రెండుసార్లు సర్పంచ్ పదవిలో కొనసాగిన మాజీ సర్పంచ్ చందు నాయక్పై తీవ్ర ఆరోపణలు చేశారు. మాజీ సర్పంచ్ ప్రజా ధనాన్ని దోచుకుని దాచుకోవడమే కాక, గ్రామానికి కష్టాలు తెచ్చిపెట్టారని అన్నారు. ముఖ్యంగా, ఐటీసీ ద్వారా పంచాయతీకి వచ్చిన రూ. 24 లక్షల నిధులను ఆయన కాజేశారని, ఐటీసీ నిర్మించిన ఫంక్షన్ హాల్‌ను కూడా తనదిగా చెప్పుకుంటున్నారని ధ్వజమెత్తారు. "దోచుకున్న సొమ్ముతో మాజీ సర్పంచ్ పది సంవత్సరాలు సారపాకను వదిలిపెట్టారు. కరోనా కష్టకాలంలోనూ, గోదావరి వరద ముంపులోనూ సారపాక ప్రజలను గాలికొదిలేశారు. ఇప్పుడు ఎన్నికలు రాగానే నేను స్థానికుడిని అంటూ ఓట్ల కోసం తిరుగుతున్నారు. ఇలాంటి వ్యక్తికి ఓటేస్తే సారపాక గ్రామాన్ని మొత్తం దోచుకుంటారు," అని కిషోర్ హెచ్చరించారు.

**ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా -- కిషోర్ హామీ**

రేవంత్ రెడ్డి ఆశీస్సులతో, స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు దీవెనలతో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసేందుకు తనకు అవకాశం లభించిందని కిషోర్ తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నందున, తాను గెలిస్తే అధిక నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.

సారపాక గ్రామం సమస్యల సుడిగుండంలో చిక్కుకొని అభివృద్ధికి నోచుకోకుండా ఇబ్బందులు పడుతోందని, వారి సమస్యలను తీర్చేందుకు చదువుకున్న యువకుడిగా ముందుకు వచ్చానని అన్నారు. "నా గెలుపుకు, ఈ ప్రాంత అభివృద్ధి కోసం టీడీపీ, సీపీఐ, సీపీఎం, టీఎన్టీయూసీ, ఏఎన్టీయూసీ, బీఆర్ఎస్ అనుబంధ మిత్రపక్షాలు మద్దతుగా నిలవడం నా గెలుపుకు నాంది," అని ధీమా వ్యక్తం చేశారు.

"నేను గెలిచాక శక్తి వంచన లేకుండా సారపాక అభివృద్ధికి పాటుపడతాను. మేనిఫెస్టోలో పొందుపరిచిన ప్రతి అంశాన్ని పూర్తి చేసి, మీ ఇంటి బిడ్డగా మీ ఇంటికి వస్తాను," అని సారపాక ప్రజలకు విజ్ఞప్తి చేశారు.






# వార్ వన్ సైడే



**భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ ఎన్నికల వాతావరణం వేడెక్కింది. ఎనిమిది సంవత్సరాల సుదీర్ఘ విరామం తర్వాత జరుగుతున్న ఈ ఎన్నికల్లో, మాజీ వీఆర్వో, నికార్సైన రాజకీయ నాయకుడు మానే రామకృష్ణ బి.ఆర్.ఎస్. సర్పంచ్ అభ్యర్థి గెలుపు దాదాపు ఖాయమైనట్లే కనపడుతుంది ఒక వైపు వర్గ విబేదాలతో కాంగ్రెస్ కొంతమేర డీలా పడగ,బీజేపీ కూటమి అంతగా ప్రభావం చూపించకపోవడం తో గెలుపు పవనాలన్నీ మనే వైపు చూపడంతో భద్రచలం సర్పంచ్ బరిలో మానేది వార్ వన్ సైడ్ అయిపోతుందనే సంకేతాలు వెల్లువడుతున్నాయి**



- **భద్రాద్రిలో మానే గెలుపు తథ్యం**
- **కాంగ్రెస్ వర్గ విభేదాలతో డీలా**
- **అంతగా ప్రభావం చూపని బీజేపీ కూటమి**
- **మానేనే భద్రాద్రి భవిష్యత్తు అంటున్న వైనం**
- **ప్రజల మనిషికే పట్టం కట్టేందుకు సిద్ధం**
- **ప్రజాసేవకై ప్రభుత్వ ఉద్యోగం వదిలి నికార్సయిన రాజకీయం వైపు**
- **15 ఏళ్లుగా ఒకే పార్టీలో కొనసాగుతూ కరుడు గట్టిన బిఆర్ఎస్ వాదిగా గుర్తింపు**
- **నిస్వార్థ సేవతో ప్రజల్లో చెరగని ముద్ర**
- **బిఆర్ఎస్,సిపిఐ(ఎం), జిడిపి, ఆదివాసి జేఏసీ సంయుక్త మద్దతుతో బరిలోకి**
- **భద్రాచలం పట్టణాన్ని మోడల్ టౌన్‌గా తీర్చిదిద్దుతా**
- **రామాలయ అభివృద్ధి, కరకట్ట పునర్నిర్మాణంపై దృష్టి సారిస్తా**
- **పట్టణ ప్రజలకు ఉచితంగా ఇసుక అందించేందుకు గ్రామపంచాయతీలో మొదటి తీర్మానం చేస్తా.**
- **"ఒక్కసారి అవకాశం ఇవ్వండి, భద్రాద్రి అభివృద్ధి కోసం సైనికుడిలా పనిచేస్తా"**

**- మానే రామకృష్ణ**

**భద్రాచలం, డిడి9 వార్త**

ప్రభుత్వ ఉద్యోగంలో ఉంటూ ప్రజలకు పూర్తిస్థాయిలో సేవ చేయలేనని భావించి, 2008లోనే తన వీఆర్వో ఉద్యోగానికి రాజీనామా చేసి, పూర్తి స్థాయిలో ప్రజాసేవకే అంకితమైన గొప్ప వ్యక్తి మానే రామకృష్ణ. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించి బి ఆర్ ఎస్ లో చేరి సుమారు 15 సంవత్సరాలుగా ఒకే పార్టీలో నిలకడగా, నిజాయితీగా ఉంటూ, స్వరాష్ట్ర సాధన ఉద్యమం నుంచి నేటి ప్రజా సమస్యల పరిష్కారం వరకు నిత్యం పోరాటం చేస్తున్న నిబద్ధత కలిగిన నాయకుడిగా గుర్తింపు పొందారు. 2014లో అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి ఓటమి పాలైనా, ఎక్కడా నిరుత్సాహపడకుండా, భద్రాచలం ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ, వారి కష్టం తెలిసిన నాయకుడిగా, వివాద రహితుడిగా ప్రజల్లో చెరగని ముద్ర వేశారు. ప్రజల కష్టం తీర్చేవరకు వెనుతిరగని మంచితనం మానే సొంతం.

**కూటమి బలం..**

**సామాన్యుడి భరోసా!**

బి.ఆర్.ఎస్. పార్టీ అధిష్టానం మరోసారి మానే రామకృష్ణ పేరును సర్పంచ్ అభ్యర్థిగా ప్రతిపాదించగానే, భద్రాచలం అభివృద్ధికి మానేతోనే సాధ్యమవుతుందని స్థానిక బి.ఆర్.ఎస్. నేతలు ఏకగ్రీవంగా నామినేషన్ వేయించారు. ఈ ఎన్నికల్లో బి.ఆర్.ఎస్.కు సి.పి.ఐ.(ఎం) పార్టీ, జి.డి.పి., ఆదివాసి జేఏసీ వంటి ముఖ్య కూటములు మద్దతు ప్రకటించాయి. కూటమి పార్టీల బలం కూడా మానే రామకృష్ణ కలిసి వచ్చిన నేపథ్యంలో గెలుపు తథ్యం అనే సంకేతాలు వెలువడుతున్నాయి . కూటమి నాయకులు మాట్లాడుతూ, "మానే రామకృష్ణనే భద్రాద్రికి శ్రీరామరక్ష, అభివృద్ధికి భరోసా" అని స్పష్టం చేశారు. ప్రభుత్వ ఉద్యోగాన్ని త్యాగం చేసి నికార్సయిన రాజకీయ నేతగా పేరుగాంచిన మనేనే గెలిపించేందుకు భద్రాచలం ప్రజలు శ్రీకారం చుట్టినట్లుగా తెలుస్తుంది. కాంగ్రెస్ పాలనలో భద్రాచలం కి జరిగిన నష్టాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడం మానే విజయం సాధించాడు అని చెప్పవచ్చు,ముఖ్యంగా ఇసుక రవాణా వలన రోడ్లు పరిస్థితి దారుణంగా మారిన నేపథ్యంలో ప్రజలు ప్రభుత్వానికి ప్రాణాలు పోతున్నాయి పట్టించుకోండి అంటూ చేసిన ఆర్తనాదాలు అటు ప్రభుత్వం దృష్టికి ఇటు ఎం ఎల్ ఏ వినకపడక పోవడంతో బి ఆర్ ఎస్ ప్రత్యామ్నాయం అయ్యిందని ప్రాంత వాసులు వాపోయారు.బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గా సర్పంచ్ బరిలోకి దిగిన మానే కి అన్ని పార్టీల వర్గాల ప్రజలతో మమేకమై ఉండడంతో అందరూ మానే కి మొగ్గుచూపుతున్నారు.మొదట నుండి పోరాట స్ఫూర్తి ఉన్న నేపథ్యంలో మానేను గెలిపిస్తే కచ్చితంగ పోరాడి అయినా ప్రజలకు న్యాయం చేస్తాడని నమ్మకం భద్రాచలం వాసుల్లో ఏర్పడింది అనే చెప్పాలి,భద్రాచలం కాంగ్రెస్ లో తెల్లం వర్సెస్ పొదెం వర్గ విభేదాలు అధిష్టానం దృష్టికి వెళ్లిన నేపథ్యంలో వారిద్దరు కలిసి పోయిన సంకేతాలు ఇరువురు వైపు నుండి వచ్చిన తమ అభిమానులు మాత్రం అది జీర్ణించుకోలేక పోవడం తో వర్గ విభేదాలు వలన కాంగ్రెస్ ఒక వర్గం పూర్తిగా మానే కి మద్దతు తెలుపుతున్నట్లు సమాచారం,భద్రాచల వాసులు రాజకీయాలకు అతీతంగా మానేనే కోరుకోవడం విశేషం

**కాంగ్రెస్ పాలనపై తీవ్ర విమర్శలు:**

గత రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో ఇసుక మాఫియా పెరిగిపోయిందని, పట్టణంలో రహదారులు ధ్వంసం అయ్యాయని, సామాన్యుడు ద్విచక్ర వాహనంపై కూడా వెళ్లలేని దుస్థితి ఏర్పడిందని కూటమి నాయకులు ఆరోపించారు. కాంగ్రెస్ హయాంలో భద్రాచల పట్టణ అభివృద్ధికి ఒక్క కార్యక్రమం కూడా చేపట్టలేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి నామినేషన్ అనంతరం ప్రచారంలో భాగంగా ఇంటింటికీ వెళ్తున్న మానే రామకృష్ణకు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోంది. "మానేనే మా బతుకులకు, భద్రాద్రికి భరోసా" అని సామాన్యులు సైతం నినదిస్తున్నారు. "ప్రతి చోట, ప్రతి నోట ఒకటే మాట మా ఓటు మానే గుర్తు 'లేడీ పర్స్'కే" అంటున్న భద్రాద్రి ప్రజానీకం, ఈ ఎన్నిక ఏకపక్షమే (వార్ వన్ సైడ్) అని స్పష్టం చేస్తోంది.

**మానే హామీలు.. నవ భద్రాద్రి లక్ష్యం**

ప్రజల మద్దతుతో ఉప్పొంగుతున్న మానే రామకృష్ణ మాట్లాడుతూ, "ఒకే పార్టీని నమ్ముకుని ఈ ప్రాంతంలో సుదీర్ఘ కాలంగా ప్రజాపోరాటాలు చేస్తున్న నాకు ఒక్కసారి అవకాశం ఇస్తే, భద్రాచలం పట్టణాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసి చూపిస్తా" అని స్పష్టం చేశారు. భద్రాచలం పట్టణాన్ని మోడల్ టౌన్‌గా తీర్చిదిద్దుతా. రామాలయ అభివృద్ధి, కరకట్ట పునర్నిర్మాణంపై దృష్టి సారిస్తా. పట్టణ ప్రజలకు ఉచితంగా ఇసుక అందించేందుకు గ్రామపంచాయతీలో మొదటి తీర్మానం చేస్తా. "భద్రాద్రి అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా అహర్నిశలు కృషి చేస్తానని" మానే రామకృష్ణ ప్రజలకు హామీ ఇచ్చారు.







# అక్కకే హక్కుంది

## కాంగ్రెస్ కి ఓటు.. అభివృద్ధికి చోటు

- సీతక్క ఇలా కాలో రసవత్తర పోరు
- అభివృద్ధి మంత్రంతో హస్తం పార్టీ ముందుకు
- చేసిన అభివృద్ధి చెప్పుకుంటూ
- చేయాల్సినవి గుర్తు చేసుకుంటూ..
- గెలుపే లక్ష్యంగా ప్రచారంలో దూకుడు
- ప్రతిష్టాత్మకమైన ఏటూర్ నాగారంలో
- పాగా వేసే దిశగా సీతక్క అడుగులు
- హస్తగతం చేసుకునేందుకు ప్రణాళిక బద్ధంగా పరుగులు
- కాకులమర్రికి దీటుగా కృష్ణా స్త్రం

**డిడి 9 వార్త ములుగు జిల్లా :** స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతోంది.. స్థానిక పోరులో రసవత్తర రాజకీయాలకు వేదికగా మారిన ములుగు జిల్లాలో ఏటూర్ నాగారం సర్పంచ్ ఎన్నిక అత్యంత ప్రతిష్టాత్మకమైంది. బలమైన అభ్యర్థులకు కేంద్రంగా నిలిచిన ఈ సర్పంచ్ ఎన్నికకు ప్రాధాన్యత సంతరించుకున్న నేపథ్యంలో ఇక్కడి పోరుపై అందరి దృష్టి పడింది. అటు కాంగ్రెస్ ఇటు బి ఆర్ఎస్ పార్టీలు ఏటూర్ నాగారంలో పాగా వేసే దిశగా పావులు కదుపుతుండడంతో రసవత్త ర రాజకీయానికి ఆ సర్పంచ్ ఎన్నిక కేంద్రంగా మారబోతుంది.. ములుగు జిల్లాకు చెందిన మంత్రిగా సీతక్క సైతం ఏటూరునాగారం సర్పంచ్ ఎన్నికను సీరియస్ గానే తీసుకుంటుంది. మరోవైపు బి.ఆర్.ఎస్ సైతం ఇక్కడ బలమైన అభ్యర్థిని నిలబెట్టడంతో ఎన్నికపై అంచనాలు పెరిగిపోయాయి. కాంగ్రెస్ పార్టీకి పోటీగా టిఆర్ఎస్ పార్టీకి చెందిన జిల్లా అధ్యక్షులు కాకుల మర్రి లక్ష్మణ బాబు సతీమణి సర్పంచిగా బరిలో ఉండడంతో పోరు హోరెత్తే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలోనే అధికార కాంగ్రెస్ పార్టీ సైతం ఈ ఎన్నికను తేలిగ్గా తీసుకోకుండా గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతుంది. ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ మరింత అభివృద్ధి సాధించాలంటే అధికార పార్టీకే ఇవ్వాలని హస్తం పార్టీ విస్తృతంగా ప్రచారం చేస్తుంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏటూర్ నాగారంలో చేసిన అభివృద్ధి చెప్పుకుంటూ చేయబోయే కార్యాచరణను గుర్తుచేస్తూ ఓటు వేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అధికార పార్టీ ద్వారానే పంచాయతీ అభివృద్ధి సాధ్యమవుతుందని స్పష్టం చేస్తూ ఓటర్లను ఆకట్టుకునే దిశగా కాంగ్రెస్ పార్టీ దూకుడు పెంచుతుంది



### అక్కకే హక్కుంది

ములుగు జిల్లాలో ఏటూరు నాగారం గ్రామపంచాయతీకి జరిగే సర్పంచి ఎన్నిక ఉత్కంఠ భరి తమైన పోరుకు వేదికగా మారుతుంది. అయితే ఏటూర్ నాగారంలో సీతక్క నేతృత్వంలో ప్రభుత్వం చేపట్టిన కొట్లాది రూపాయల అభివృద్ధి పనుల దృష్ట్యా ఇక్కడ ఓటు అడిగే హక్కు ఒక్క సీతక్కకు మాత్రమే ఉందని కాంగ్రెస్ నేతలు అంటున్నారు. అధికారంలోకి వచ్చాక ఏటూరు నాగారంలో ఎన్నో అభివృద్ధి పనులు చేశామని మరిన్ని పనులు కార్యరూపం దాల్చేందుకు సిద్ధంగా ఉన్నాయని ఈ నేపథ్యంలో అభివృద్ధిని కాక్షించే ఓటర్లు కచ్చితంగా అధికార పార్టీని గెలిపిస్తేనే ఏటూర్ నాగారం భవిష్యత్తు మారుతోందని కాంగ్రెస్ నేతలు విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. తాము చేసిన అభివృద్ధిని ప్రచార అస్త్రముగా మార్చుకొని హస్తం నేతలు ఒక ప్రణాళికా బద్ధంగా చేస్తున్న ప్రచారం కాంగ్రెస్కు సానుకూలంగా మారుతుంది.



### అధికార పార్టీ గెలిస్తేనే అభివృద్ధి

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాకే ఏటూరునాగారం లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని అవి కొనసాగాలంటే అధికార పార్టీకి అవకాశం ఇవ్వాలనే ఆలోచన ప్రజల్లో వచ్చేలా కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ప్రయత్నాలకు ప్రజల నుండి సానుకూలమైన స్పందన వస్తుందని భావన కాంగ్రెస్ లో నెలకొంది. అధికార పార్టీని కాదనిపొతే అభివృద్ధికి అవరోధం ఏర్పడుతుందనే అభిప్రాయాలు ప్రజల్లో వ్యక్తం అయ్యేలా కాంగ్రెస్ పార్టీ చేస్తున్న క్షేత్రస్థాయి ప్రచారం ఆ పార్టీకి అనుకూలంగా మారే అవకాశాలు ఉన్నాయంటూ రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ములుగు నియోజకవర్గానికి చెందిన సీతక్క మంత్రిగా ఉన్న నేపథ్యంలో ఏటూర్ నాగారం అభివృద్ధి మరింత వేగవంతంగా జరగాలంటే ఖచ్చితంగా అధికార పార్టీ సర్పంచ్ గెలిస్తేనే సాధ్యమవుతుందని ప్రచారం పరుగులు పెడుతుండడంతో కాంగ్రెస్ పార్టీలో గెలుపు ధీమా వ్యక్తం అవుతుంది. ఓవైపు ఇంటింటి ప్రచారాలు భారీ ర్యాలీలు చేస్తూనే మరోవైపు చాప కింద నీరులా కాంగ్రెస్ పార్టీ పావులు కదుపుతూ పోతుంది. ఒక ప్రణాళికా బద్ధమైన వ్యూహాత్మకమైన అడుగులు వేస్తూ ప్రజల మదిలో అభివృద్ధి మంత్రాన్ని నిలిపేలా ప్రయత్నాలు చేస్తూ ఏటూర్ నాగారం సర్పంచ్ విజయంపై కాంగ్రెస్ ధీమాగా ఉంది.

### ప్రజల్లోకి అభివృద్ధి సంక్షేమం

కీలకమైన ఏటూర్ నాగారం సర్పంచ్ గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి లెక్కలను ప్రజల్లోకి తీసుకెళ్తుంది. అధికారంలోకి వచ్చాక ఆ పంచాయతీ పరిధిలో చేపట్టిన కోట్లాది రూపాయల అభివృద్ధి పనులతో పాటు సంక్షేమ కార్యక్రమాలను సైతం ప్రజల ముందు ఉంచుతూ ఓట్లు అడుగుతున్నారు. చేసిన అభివృద్ధి కళ్ళముందు కనిపిస్తున్న నేపథ్యంలో ఇక్కడ ఓటు అడిగే హక్కు తమకు మాత్రమే ఉందంటూ హస్తం నేతలు అంటున్నారు సీతక్క ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని ప్రధానంగా ఏటూర్ నాగారంలో కోట్లు విలువ చేసే అభివృద్ధి పనులు చేపట్టినట్లు వివరిస్తున్నారు. ఓవైపు అభివృద్ధి చేసుకుంటూనే తాము ప్రజాక్షేత్రంలోకి వచ్చామని అభివృద్ధిని మరింత కొనసాగించేలా తమకు అవకాశం ఇవ్వాలంటూ సీతక్క సైతం ఓటర్లను కోరుతుండడం చచ్చినయాంశంగా మారింది. ఈ మేరకు అభివృద్ధి వివరాలను కరపత్రాల రూపంలో పంచుతూ ఇచ్చిన హామీలను సైతం గుర్తు చేసుకుంటూ కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో పరుగులు పెడుతుంది.



